
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జోగులాంబ గద్వాల
ఆదివారం, 13 ఆగస్టు 2017, పేజీలు:20



ఆత్మరక్షణ కోసమే తైక్వాండో



రాజేశ్వరి



తైక్వాండో క్రీడాకారులతో కరచాలనం

- జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో రాణిస్తున్న మహిళలు
- తైక్వాండో ద్వారా విద్య, ఉద్యోగాల్లో రెండు శాతం రిజర్వేషన్‌
- శిక్షణ ఇస్తున్న బ్లాక్ బెల్ట్ గ్రహీత రాజేశ్వరి
- భర్త ప్రోత్సాహంతో శిక్షణ కేంద్రం ఏర్పాటు
- మహిళలకు ఆత్మస్థైర్యం కల్పించడమే లక్ష్యమంటున్న రాజేశ్వరి

9

ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలి

ఎస్టీయూ వార్షికోత్సవ సభలో జడ్పీ చైర్మన్‌ బండారి భాస్కర్

20

చెంచులకు మెరుగైన వైద్యం

- వైద్య సిబ్బంది పనితీరు భేష్
- తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి రాజేష్ తివారి
- మన్ననూర్ వైద్య శాల పరిశీలన
- ప్రసవ మహిళకు కేసీఆర్ కిట్టు పంపిణీ

7

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

ఆగి ఉన్న డీసీఎంను ఢీకొన్న వ్యాను

- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం

7



గ్రామంలో మొదటి ఉద్యోగం నాకే

1964 సంవత్సరంలో మొదటి ప్రభుత్వ ఉద్యోగం నాకు వచ్చింది. ప్రస్తుతం మా గ్రామంలో చాలా మంది ఉద్యోగులు ఉండటం సంతోషంగా, గర్వంగా ఉంది. కోట్ల రూపా యల ఆస్తి ఉన్నా చదువుల తల్లి సరస్వతిని కొనలేం. అలాంటిది మా గ్రామంలో అందరికీ సరస్వతీ దేవి ఆశీస్సులున్నాయి. ఉన్నత చదువుతోనే అనుకు న్న ఆశయాలను సాధించవచ్చు.

- వెంకట్రాములు, రిటైర్డు విద్యుత్ ఏడీ

దువాసిపల్లె ముఖ చిత్రం

సండే స్పెషల్ SUNDAY SPECIAL

ఉద్యోగుల ఊరు

చదువు మాకు అబ్బకున్నా మా పిల్లలను ఉన్నత చదువులు చది వించాలనుకున్నాం. ప్రయోజకులను చేసి మా కల నెరవేర్చుకోవాలనుకున్నాం. అందుకే అందరూ కష్టపడి పిల్లలను చదివించుకుం టున్నారు.

- దువాసిపల్లెలో ఎవర్నీ కదిలించే చెప్పే మాటలివి

- ప్రభుత్వ ఉద్యోగులు 30 మందికి పైనే
- మొట్టమొదటి ఉద్యోగి వెంకట్రాములు
- ప్రస్తుతం 22 మంది ఇంజనీర్లు, ఏడుగురు వైద్యులు
- అమెరికాలో నలుగురికి గ్రీన్‌కార్డు
- పోటీతత్వంతో ఉద్యోగాల సాధన
- ఇంటికో డిగ్రీ, పీజీ విద్యార్థి
- ఆదర్శం దువాసిపల్లి

గ్రామంలోని ఉద్యోగుల సంఖ్య

ప్రభుత్వ ఉపాధ్యాయులు	18 మంది
ఇంజనీర్లు	22 మంది
వైద్యులు	ఏడుగురు
ప్రభుత్వ లెక్చరర్లు	ముగ్గురు
పోలీసు కానిస్టేబుళ్లు	ముగ్గురు
బ్యాంకు ఉద్యోగులు	ముగ్గురు
విద్యుత్ ఉద్యోగులు	ముగ్గురు
వ్యవసాయ శాఖ	ముగ్గురు

3లో



మా పెద్దలకు చదువు రాక వారు పడిన కష్టాలు చూశాం. ఉన్నత విద్యతో మన జీవితాలనే మార్చుకోగలమని తెలుసుకున్నాం. అందుకే తల్లిదండ్రుల ఆశయాలకను గుణంగా నడుకుచుకొని ఉద్యోగాలు సాధించాం.

- దువాసిపల్లెలో ఉద్యోగాలు సాధించిన యువత చెప్పే మాటలివి.

తల్లిదండ్రుల ఆలోచనలు ఊరినిండా ఉద్యోగుల్ని చేశాయి. విదేశాల్లో సైతం కొలువులు సాధించేలా స్ఫూర్తిని నింపాయి. ఒకరిని చూసి ఒకరు పోటీ పడి పిల్లలను చదివిస్తే.. తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా యువత కూడా ముందుకు సాగింది. ఉద్యోగాలు సాధించడంలో పోటీ పడి తమ పల్లె ఖ్యాతిని ఖండాంతరాలకు చాటారు. ఒక కుగ్రామంలో ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. 65 మంది ఉద్యోగులుగా ఉన్నారంటే ఆ పల్లె ప్రజల చైతన్యమేంటో ఇట్టే తెలుసుకోవచ్చు. ఇలా దేశ విదేశాల్లో తమ ప్రతిభా పాటవాలతో ఉద్యోగాలు అందిపుచ్చుకుంటూ ఉద్యోగులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రస్తుతం దువాసిపల్లె గద్వాల జిల్లాలో ఉద్యోగుల ఊరుగా ప్రత్యేకత సంతరించుకున్నది.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

మండల అభివృద్ధికి నిరంతర కృషి

● ఖగునాథ్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు



ఇటిక్యాల: నియోజకవర్గంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా ఇటిక్యాల మండలాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేసున్నామని జడ్పీటీసీ సభ్యుడు ఖగునాథ్ రెడ్డి తెలిపారు. ఆయన్ను శుక్రవారం ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ చేయగా పలు విషయాలు మాట్లాడారు.

మండలంలో ఏయే అభివృద్ధి పనులు చేపట్టారు?

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో రూ.2కోట్లతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా అన్ని గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టాం.

విద్యుత్ సమస్య పరిష్కారం కోసం ఏ చర్యలు తీసుకున్నారు ?

మండల ప్రజలు ఎక్కువశాతం వ్యవసాయం పైనే ఆధారపడ్డారు. బోర్లు అధికంగా ఉండడం వల్ల విద్యుత్ కోతతో రైతుల ఇబ్బందులను గుర్తించి ఇటిక్యాల, దువాసిపల్లి, సాతర్ల గ్రామాలకు విద్యుత్‌సబ్‌స్టేషన్లు మంజూరు చేయించాం. వాటి పనులు పూర్తి కావస్తున్నాయి.

గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం జరిగిందా ?

జడ్పీ నిధులు రూ.70లక్షలతో అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టాం.

మండలంలో గ్రామపంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేశారా ?

ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మండలంలోని గోపల్‌దిన్నె, పెద్దదిన్నె గ్రామాలకు పంచాయతీ భవనాలు మంజూరు చేయించాం. జడ్పీ నిధులు రూ.5లక్షలతో మండలకేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించాం.

తాగునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేశారా ?

మండలంలో తాగునీటి సమస్య ఉన్న గ్రామాలకు నాన్‌సీఆర్‌పీఎఫ్ నిధులు ఇచ్చి సమస్యను పరిష్కరించాం. మండల ప్రజలు, అధికారుల సహకారంతో మండలాన్ని నియోజకవర్గంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం.

బహుముఖ ప్రజ్ఞాశాలి..

● గానం.. సంగీతంలో దిట్ట పాండురంగయ్య
● వృత్తి సంగీతం, ప్రవృత్తి అర్చకత్వం
● భజన కీర్తనలు ఆలపించడం, హార్మోనియం, తబలా వాయించడంలో రాణింపు
● సామాజికాంశాలకూ సంగీత ప్రదర్శనలు
● శ్రీ మునిరంగస్వామి భజన బృందం ఏర్పాటు
● చిన్నజీయర్ స్వామిచే సన్మానం, ప్రముఖులతో ప్రశంసలు



బృందంలో హార్మోనియం వాయిస్తున్న పాండురంగయ్య (ఫైల్)



తబలా వాయిస్తున్న పాండురంగయ్య (ఫైల్)



పాండురంగయ్య ను సన్మానిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి (ఫైల్)

అయిజ టౌన్: సంగీత రంగంలో వివిధ విభాగాల్లో తనదైన శైలిని ప్రదర్శిస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణిస్తున్నారు పాండురంగయ్య. కీర్తనలు, భజనల గానంతో పాటు హార్మోనియం, తబలా తదితరాల వాయిద్యంలో ప్రతిభ చూపుతూ సంగీత ప్రియులచేత అభినందనలు పొందుతున్నారు. ఏదేని ఆలయాల వద్ద భక్తి కార్యక్రమాలు ఉంటే అక్కడ పాండురంగయ్య కచేరి తప్పక ఉండాల్సిందే అనేలా గుర్తింపు పొందారు ఆయన. ఆయన ప్రతిభకు మెచ్చి ఎందరో ప్రముఖులు సైతం అవార్డులిచ్చి గౌరవించారు.

మల్దకల్ మండలం అమరవాయిలో కృష్ణయ్య, పద్మావతమ్మ దంపతులకు జూన్ 1వ తేదీన 1986లో పాండురంగయ్య జన్మించారు. డిగ్రీలోనే చదువును ఆపేసిన ఆయన తండ్రి ప్రోత్సాహంతో తన తాత గారి నుంచి వస్తున్న సంగీత కళను పునికిపుచ్చుకొని మక్కువ పెంచుకున్నారు. ఈ క్రమంలో 2003లో సంగీత మాస్టర్ కొంకల ప్రసాద్ వద్ద హార్మోనిస్టుగా శిక్షణను ప్రారంభించారు. అనంతరం భజనమండలిలో సంగీత ప్రావీణ్యతను చాటి గొప్ప హార్మోనిస్టుగా గుర్తింపు తెచ్చుకున్నారు. స్వగ్రామంలో భజన రంగంలోనే కొనసాగుతూ 2010లో శ్రీమునిరంగస్వామి భజన బృందాన్ని ఏర్పాటు చేసుకుని గానం, సంగీతంలో అంచెలు అంచెలుగా ఎదుగుతూ తన జీవితాన్ని సంగీత రంగానికే అంకితం చేశారు పాండురంగయ్య. ఆయనకు 2011లో వివాహం జరిగింది. ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు జన్మించారు. హార్మోనిస్టుతో పాటు గాయకుడిగా కూడా ఆయన పట్టణాల్లో సైతం మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కీర్తనలు, భజనలు ఆలపిస్తూ తబలా, హార్మోనియంను వాయిస్తూ సంగీత ప్రియులను మంత్రముగ్దులను చేయడంలో దిట్టగా పేరు గాంచారు. భక్తికి సంబంధించే కాకుండా అనేక రకాల సామాజికాంశాల ప్రదర్శనలకు సైతం ఆయన సంగీతాన్ని అందిస్తూ ప్రముఖుల ప్రశంసలు పొందారు. అంతేకాకుండా మూడు గ్రామాల ఆలయాల్లో ఆయన అర్చకుడిగా కూడా పని చేస్తున్నారు. పలు గ్రామాల్లో సంగీత, గానాలను ప్రదర్శిస్తూ వాటిపై ఆసక్తి గల వారికి విద్యను సైతం నేర్పుతున్నారు. వివిధ భజన మండలి విజయం వెనుక ఆయన ప్రోత్సాహం ఎంతో ఉంది.

కళాకారులను ఆదుకోవాలి..



ఎందరో కళాకారుల జీవన స్థితిగతులు బాగలేక కళలు అంతరించి పోయే ప్రమాదముంది. ఆధునిక యుగంలో ప్రాచీన కళలు అంతరించి పోకుండా ఉండేందుకు ప్రభుత్వం కళాకారులను జీవనభృతి కల్పించి ఆదుకోవాలి. పేద కళాకారులకు రైలు, బస్సు, ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యంతో పాటు కార్పొరేట్ విద్య కల్పించాలి. అంతేకాకుండా పెన్షన్ ఇవ్వడంతో పాటు ఇతర దేశాల్లో కార్యక్రమాలు చేసేందుకు ఎస్సీ, ఎస్టీ మాదిరిగా మూడు ఎకరాల భూమి, డబులు బెడ్‌రూం ఇళ్లు, గుర్తింపు కార్డులివ్వాలి.

\- పాండురంగయ్య

వివిధ ప్రాంతాల్లో కచేరీలు, అవార్డులు..

తెలంగాణ, ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ప్రముఖ ఆలయాలైన తిరుపతి, శ్రీశైలం, మంత్రాలయం, మణ్యంకొండ, కురుమూర్తి, బీచుపల్లి, షిర్డీ, కనికీడులలోనే కాకుండా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాండురంగయ్య పాల్గొని ప్రతిభ చూపి పలు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఆంధ్ర, తెలంగాణరాష్ట్రాల్లో ఉత్తమ హార్మోనిస్టుగా కీర్తి గడించారు. కృష్ణా పుష్కరాలు, గద్వాల సంబురాల్లో సైతం తమ సంగీత గనామృ తాన్ని వినిపించి మన్ననలు పొందారు. అలంపూర్, షాద్‌నగర్ శ్రీరామావ ధూత కళామండలి, పోచంపల్లి వేంకటేశ్వర కళామండలి, తిరుపతి అఖండ హరినామ సమితి వారిచే మండల స్థాయిలో జ్ఞాపికలు, సన్మానాలు, ప్రశంసా పత్రాలు వందల సంఖ్యలో పొందారు.

ఇక చిన్న జీయర్ స్వామితో పాటు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డిలాంటి ప్రము ఖులతో సైతం పాండురంగయ్య సన్మానం పొందారు. అంతే కాకుండా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, కలెక్టర్ రజత్ కుమార్ షైనీ తో పాటు మంత్రాలయ పీఠా ధిపతి లాంటి వారితో ప్రశంసలు పొందారు.

తాగునీటి ఎద్దడి నివారణే లక్ష్యం



ఈడ్గోని పల్లిలో మహిళకు తాగునీటి బిందెను అందిస్తున్న ఎమ్మెల్యే సంపత్ కుమార్

అయిజ: నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అలంపూర్ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు. మండలంలోని ఈడ్గోని పల్లి గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో తాగునీటికి బోరు వేసి, కరెంట్ మోటారు అమర్చారు. వీటిని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు. మోటార్ ఆన్ చేసి నీటిని బెందెలోకి పట్టి మహిళలకు అందించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో నీటి ఎద్దడి లేకుండా చేస్తానన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పని చేస్తామని తెలిపారు. అవసరమైన చోట నిధులు ఇచ్చి అబివృద్ధి పనులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూమ్‌పూర్ నర్సింహా రెడ్డి, తిప్పన్న, రాజు, లాల్‌గౌడ్, అలీమ్, భాస్కర్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వరాలిచ్చే దైవం వరాంజనేయుడు

ఆధ్యాత్మికం

అయిజ టౌన్: కొలిచిన భక్తులకు వరాలిచ్చే దైవంగా పట్టణంలోని వరాంజనేయస్వామి వెలుగొందుతున్నారు. దుర్గానగర్ కాలనీలో వెలసిన స్వామి వారు 30 సంవత్సరాల క్రితం పూజలకు నోచుకోకుండా ఉండేవారు. అయితే కాలక్రమేపి భక్తులు ఒక్కొక్కరుగా స్వామిని పూజించడం మొదలు పెట్టారు. స్వామిని దర్శించుకుని మొక్కుకుంటే సమస్యలు పరిష్కారమవుతుండడంతో భక్తులు పెద్దఎత్తున తరలిరావడం ప్రారంభించారు. మనసులో ఉన్న కోరికలు తక్షణం నెరవేరుతుండడంతో వరాలిచ్చే దేవుడిగా వరాంజనేయుడిగా స్వామి ప్రసిద్ధికెక్కాడు. కాలనీ వాసులు ఆలయ నిర్మాణాన్ని రూ.15లక్షల వ్యయంతో కేవలం 75 రోజుల్లో పూర్తి చేసి భక్తిని చాటుకున్నారు. విగ్రహాన్ని శాస్త్రయుక్తంగా పునఃప్రతిష్ఠించారు. ప్రస్తుతం ఆ ఆలయం నిరంతర రద్దీతో ప్రధాన ఆలయాలను తలపిస్తోంది.



వరాంజనేయస్వామి మూలవిరాట్

గ్రామాభివృద్ధికి అధికారుల నియామకం అవసరం

● సర్పంచ్ ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్

లీడర్ వాయిస్



అయిజ టౌన్: ప్రభుత్వ పథకాలు మారుమూల గ్రామాల ప్రజలకు సైతం అందేవిధంగా అధికారులు చర్యలు చేపడితేనే గ్రామాలు అభివృద్ధి చెంది దేశం పురోగతి సాధిస్తుందని సర్పంచ్ ల సంఘం జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తి స్థాయిలో అధికారుల నియామకం జరగాలి. అప్పుడే రాష్ట్రం దేశం ప్రగతి పథంలో పయనించే అవకాశముంటుంది. పంచాయతీరాజ్ చట్టం కూడా గ్రామస్థాయి అధికారులందరు పంచాయతీ పరిధిలోనే పని చేయాలని చెబుతోంది. వీఆర్‌ఓలు, వీఆర్ఏలు, ఏఎన్ ఎంలు, ఆశ, అంగన్ వాడీ వర్కర్లు, ఏసీఓలు, ఉపాధ్యాయులతో పాటు వివిధ శాఖల్లో పనిచేసే చిన్నాచితక ఉద్యోగులందరు ఆయా శాఖ పరిధిలో ఉండటంతో గ్రామ పంచాయతీ సల హాలు సూచనలు పెద్దగా పటించుకోవల్సిన అవసరం లేదన్నట్లు అనేక గ్రామాల పరిస్థితులు ఉన్నాయి. కొన్నిగ్రామాల్లో చదువుకోని సర్పంచ్ లున్నారు అధికారుల సహకారం లేకపోవడంతో గ్రామాభివృద్ధి కుంటు పడుతోంది. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పంచాయతీలకు నియమించిన 29 మంది ఉద్యోగులను గ్రామ యూనిట్‌గా నియమించి పంచాయతీ పాలకవర్గం పరిధిలో పనిచేసేటట్లు చట్టాలను రూపొందిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి.

కన్నుల పండువగా లక్ష్మీ వెంకటేశ్వర కల్యాణం


లక్ష్మీ వెంకటేశ్వర కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు

అయిజ: మండల కేంద్రంలోని గద్వాల రహదారిలో చెరువు పక్కన ఉన్న కట్టకింది తిమ్మప్ప (వెంకటేశ్వర) స్వామి ఆలయంలో శనివారం లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. శ్రావణ మాసం ఉత్సవాల్లో సందర్భంగా కల్యాణాన్ని జరిపించారు. అందులో భాగంగా శుక్రవారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో వేద పండితులు స్వామి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రోచ్ఛారణలు, బాజాభజంత్రీల నడుమ కల్యాణాన్ని జరిపించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి వేడుకను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వైభవోపేతంగా రథోత్సవం..

శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శనివారం వేంకటేశ్వరస్వామి రథోత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి, వేంకటేశ్వరుడి ఉత్సవవిగ్రహాలను రథంపై ఉంచి లాగారు. ఆలయం నుంచి సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వరకు రథాన్ని లాక్కెల్లి తిరిగి ఆలయం వరకు తీసుకొచ్చారు. ఉత్సవంలో నమోవేంకటేశాయ అని భక్తులు చేసిన నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.

ఉద్యోగుల ఊరు

- ప్రభుత్వ ఉద్యోగులు 30 మందికి పైనే
- మొట్టమొదటి ఉద్యోగి వెంకట్రాములు
- ప్రస్తుతం 22 మంది ఇంజనీర్లు, ఏడుగురు వైద్యులు
- అమెరికాలో నలుగురికి గ్రీన్‌కార్డు
- పోటీతత్వంతో ఉద్యోగాల సాధన
- దాదాపు ఇంటికో డిగ్రీ, పీజీ విద్యార్థి
- ఆదర్శంగా నిలుస్తున్న దువాసిపల్లి


దువాసిపల్లి గ్రామ వ్యూ

ఇటిక్యాల రూరల్: ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విద్యార్థులకు పోటీ, పట్టుదల ఉండాలి. ఎలాగైనా సరే జీవితంలో ఉన్నత ఉద్యోగాన్ని సంపాదించాలంటే సంకల్పం గట్టిదై ఉండాలి. జోగుళాంబ గద్వాల జిల్లాలో దువాసిపల్లి యువతకు ఈ సూత్రాలు ఒంటబట్టాయి. దాదాపు గ్రామంలోని వారంతా విద్యావంతులే. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసేవారు 64 మందికి పైనే ఉన్నారు. అమెరికాలో గ్రామానికి చెందిన నలుగురు వైద్యులు గ్రీన్ కార్డు కలిగి ఉన్నారు.

ఆదర్శంగా నిలుస్తున్న దువాసిపల్లె

ఇటిక్యాల మండల పరిధిలోని దువాసిపల్లి గ్రామంలో 500 జనాభా ఉంది. రెండు వందల కుటుంబాలు ఉన్నాయి. ఎనిమిది మందిలో ఒకరు ఉద్యోగిగా బాసిల్లుతున్న దువాసిపల్లి జిల్లాలో నిరుద్యోగులకు మార్గదర్శకంగా నిలిచింది. ప్రభుత్వ ఉపాధ్యాయులు 18, ఇంజనీర్లు 22, ప్రభుత్వ లెక్చరర్లు ముగ్గురు, బ్యాంకు ఉద్యోగులు ముగ్గురు, పోలీసు కానిస్టేబుల్ ముగ్గురు, విద్యుత్ ఉద్యోగులు ఏడుగురు వ్యవసాయశాఖలో ఒకరున్నారు. ఇలా గ్రామంలో మొత్తం 64మంది ఉద్యోగాల్లో స్థిరపడి ఉండటమే కాక దాదాపు ఇంటికొకరు పీజీ, డిగ్రీ విద్యార్థులు ఉండటం విశేషం. వీరందరూ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే కావడం గమనార్హం. ప్రస్తుతం ఈ పల్లె జోగుళాంబ గద్వాల జిల్లాలో ఉద్యోగుల ఊరుగా ప్రత్యేకత సంతరించుకుంది.

మొదటి ప్రభుత్వ ఉద్యోగి వెంకట్రాములు

గ్రామానికి చెందిన వెంకట్రాములు మొట్టమొదటి ఉద్యోగిగా చెబుతారు. చదువులో చురుకుగా ఉండటం గమనించిన కుటుంబీకులు ఈయనను గద్వాలలో చదివించారు. పట్టుదలతో ఉన్నత విద్యాభ్యాసం చేసి 1964లో విద్యుత్ లైన్‌మెన్‌గా ఉద్యోగం సాధించారు. ఆ తర్వాత ఏఈ, ఏడీగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందారు. పల్లెలకు సరిగా విద్యుత్ ఉండని కాలంలో సొంత గ్రామానికి కరెంటు తీసుకు వచ్చి గ్రామ రుణం తీర్చుకున్నారు. తండ్రిని స్ఫూర్తిగా తీసుకున్న ఈయన సంతానం అదే స్థాయిలో రాణించారు. ఒక కుమారుడు శ్రీకాంత్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌గా అమెరికాలో స్థిరపడగా మరో కుమారుడు ఎంబీబీఎస్ పూర్తి చేసి లండన్‌లో ఉన్నాడు. కూతురు శ్రీలత ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా వనపర్తి జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా సామాజిక సేవగా గ్రామంలో బస్ షెల్టర్ నిర్మించారు.

స్ఫూర్తిగా నిలిచిన లెక్చరర్ వీరారెడ్డి

గ్రామంలోనే క్రమశిక్షణ వ్యక్తిగా వీరారెడ్డికి పేరు ఉంది. 1994లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియమితులయ్యారు. 2000 సంవత్సరంలో జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతి పొందారు. అప్పటి నుంచి ఆ గ్రామ విద్యార్థులు వీరారెడ్డి పని చేసే గద్వాల ప్రభుత్వ కళాశాలలో చదువుకోవడానికి వెళ్లేవారు. వీరారెడ్డి విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించడమేకాకుండా స్ఫూర్తిగా నిలిచేవారు. ఆ గ్రామంలో 18మంది గురువులుగా నియమితులు కావడానికి వీరారెడ్డి ఆదర్శమని చెబుతారు.

పోటీతత్వంతోనే ఉద్యోగాలు సాధిస్తున్నారు



మా గ్రామంలోని మొదటి ఉపాధ్యాయుడిని నేను. గ్రామంలోకి అలా వెళ్లినప్పుడు పిల్లల తల్లిదండ్రులు నన్ను ఆదర్శంగా చూపేవారు. సార్‌లాగా చదువుకొని ఉద్యోగం సాధించాలని చెప్పేవారు. అలా చెప్పినప్పుడు నాకు కూడా గర్వంగా ఉండేది. ఆ తర్వాత ఇక్కడ అందరూ పోటీతత్వంతో చదువుకోవడం మొదలుపెట్టారు. ఇప్పుడు చాలా మంది ఉన్నత స్థానాల్లో ఉండడం సంతోషదాయకం.

-వీరారెడ్డి ప్రభుత్వ కళాశాల లెక్చరర్

పట్టుదలతో సాధించా..



మాది వ్యవసాయ కుటుంబం. తల్లిదండ్రులు కష్టపడి చదివించారు. కష్టం విలువలను గుర్తించా. దానికి ఫలితంగా రాత్రింబవళ్లు కష్టపడ్డాను. 2008లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించాను. మా ఇంటి పక్కన ఉన్న వీరారెడ్డి సారే నాకు ఆదర్శం. నా చిన్నతనంలో ఆయనను చూసి పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించా.

- హుసేన్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు

క్రీడలతో మానసికోల్లాసం


సమావేశంలో మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్

అయిజటౌన్: క్రీడలతో మానసికోల్లాసం సిద్ధిస్తుందని, అంతేకాకుండా స్నేహభావం పెంపొందు తుందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ రాజేశ్వరి పేర్కొన్నారు. స్థానిక తిక్కవీరప్ప ఆలయ ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన అయిజ ప్రేమియర్ లీగ్ క్రికెట్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమియర్ లీగ్ క్రికెట్‌ను నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ఇందుకు సంబంధించిన యూత్‌సభ్యులను అభినందించారు. ఈ పోటీలు ఈనెల 25వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. అనంతరం క్రీడాకారులను ఆమెతో పాటు ఏఎస్ఐ వేమారెడ్డి పరిచయం చేసుకున్నారు. పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడిగా జైపాల్ రెడ్డి



మానవపాడు: రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడిగా టీఆర్ఎస్ నాయకుడు ఉండవల్లి జైపాల్‌రెడ్డిని ఎకగ్రీవం గా ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కమలా గార్డెన్‌లో జరిగిన రెడ్డిజాగృతి సభ్యుల ముఖ్య సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదరర్శి మధుసూదనX రెడ్డి సమక్షంలో జిల్లాల ఎంపిక జరిగిందన్నారు. ఇందులో జోగులాంబ గద్వాలకు సంబంధించి తనను ఎంపిక చేసినట్లు చెప్పారు. పేద రెడ్ల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

హరితహారంపై ఆర్డీఓ సమీక్ష

మానవపాడు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఆర్డీవో స్వర్ణలత హరితహారంపై మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరితహారం వందశాతం పూర్తి కాని గ్రామాల ప్రత్యేక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు కురుస్తున్నా నేటికీ లక్ష్యం పూర్తికాకపోతే ఎలా అని ప్రశ్నించారు. మండలంలో కేవలం కొర్విపాడు, చంద్రశేఖర్‌నగర్, బోరవెల్లి గ్రామాలు మాత్రమే వంద శాతం మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. మిగతా గ్రామాలు వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కొబ్బరి మొక్క నాటారు. తహసీల్దార్ మునెప్ప, ఎంపీడీఓ మూషాహిదాబేగం, వివిధ గ్రామాలు కార్యదర్శులు పాల్గొన్నారు.

అంతర్‌రాష్ట్ర బెట్టింగ్ రాయుళ్ల అరెస్ట్

● నగదు, సెల్‌ఫోన్లు, సిమ్‌కార్డులు, ఇన్నోవా కారు స్వాధీనం

గద్వాలక్రైం: జోగులాంబ గద్వాల జిల్లాలో అంతర్‌రాష్ట్ర క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి నగదు, సెల్‌ఫోన్లు, ఇన్నోవా కారును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ బాలకోటి తెలిపారు. శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్ లో డీఎస్పీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని వేణుకాలనీలోని అపార్ట్‌మెంట్‌లో శుక్రవారం అయిజకు చెందిన రామచారి, శ్రీనివాసచారి, కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన రఫి, శేక్‌నూర్ మహమ్మద్‌లు కలిసి గద్వాల జగదీష్ ఇంట్లో క్రికెట్ బెట్టింగ్‌లు ఆడుతున్నట్లు సమాచారంతో పట్టణ ఎస్ఐ శ్రీనివాస్‌తో గద్వాల రూరల్‌ఎస్ఐ అమ్జద్ అలి దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకొని 11 వేల నగదు, 26 సెల్‌ఫోన్లు, 50 సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ బెట్టింగ్‌ల వల్ల 2 కోట్ల రూపాయలు ఆన్ లైన్ లో ఆడినట్లు వారి అకౌంటు ద్వారా తెలిసిందన్నారు. అయిజకు చెందిన రామచారి ఉప్పలలో 18 ఎకరాల పొలాన్ని 1.40 కోట్లకు కొనుగోలు చేశాడని ఆ పొలాన్ని కూడా స్వాధీనం చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అంతేగాక గద్వాలలో 9, కర్నూల్ 2, రాయిచూర్ 3, అయిజ 5, వనపర్తి 3, కడప ముగ్గురు ఉన్నారని వారిలో కూడా కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామన్నారు.

తెలంగాణ గేమింగ్ యాక్ట్‌పై మొట్టమొదటి కేసు నమోదు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదట గద్వాల జిల్లాలో తెలంగాణ గేమింగ్ యాక్ట్‌పై కేసు న మోదు చేశామని డీఎస్పీ తెలిపారు. ఈ సెక్షన్ ద్వారా బెట్టింగ్‌లో గానీ, ఆన్ లైన్ లో కాని డబ్బులు లావాదేవిలు జరిగితే, వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఈ యాక్ట్ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టుబడిన ఈ నలుగురిపై ఈ యాక్ట్‌లో ప్రకారం కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ జిక్కిబాబు, సిబ్బంది చందు, రంజిత్ తదితరులు ఉన్నారు.

విద్యా వ్యాపారీకరణకు ప్రభుత్వాల కుట్ర

● ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి కేతూరి ధర్మతేజ

నాగర్‌కర్నూల్ టౌన్: విద్యా వ్యాపారీకరణ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతూరి ధర్మతేజ పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీసీ-ఏ వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఏఐఎస్ఎఫ్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యకు అధిక నిధులు కేటాయించి విద్యారంగాన్ని పటిష్ఠ పరుస్తామని హామీలిచ్చి ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి విద్యా రంగానికి ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారించదని, అడపాదడపా నోటిఫికేషన్ లు ఇస్తూ వాటిని కోర్టు కేసులకే పరిమితం చేస్తున్నారని పేర్కొన్నారు. డీఎస్‌సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, కిరణ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, శివారెడ్డి, ప్రభాకర్, శ్రీకాంత్ , అశోక్ పాల్గొన్నారు.

కార్పొరేట్ చేతుల్లో విద్యా, వైద్యం

● గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్



మాట్లాడుతున్న శంకర్‌నాయక్

అమ్రాబాద్: రాష్ట్రంలో విద్యా, వైద్యం కార్పొరేట్ చేతుల్లో మగ్గుతున్నాయని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. ఆయన శనివారం మన్ననూర్ గ్రామంలోని అంబేద్కర్ భవనం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే సమస్యలు తీరుతాయనుకున్న సామాన్య ప్రజానికానికి ఒరిగిందేమీ లేదన్నారు. ఈ నెల 20న నాగర్‌కర్నూల్ పట్టణంలో ఉదయం 10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ, 12 గంటలకు లహరీ గార్డెన్స్‌లో సదస్సు ఉంటుందని తెలిపారు. ఈ సదస్సుకు ప్రధాన వక్తలు ప్రజా యుద్ధనౌక గద్దర్, తమ్మినేని వీరభద్రం, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, విమలక్క, జీవి రాజు, బెల్లయ్యనాయక్, జాన్ వెస్లీ, పాపయ్య మాదిగ, సత్యనారాయణ, అద్దంకి దయాకర్ తదితరులు హాజరవుతున్నారని కావున మేధావులు, విద్యావంతులు పాల్గొనాలన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

● రూ. 2 కోట్ల 60 లక్షలతో 20 వేల నూతన పంచాయతీ భవనాలు
● 35 కోట్లతో సీసీరోడ్ల నిర్మాణాలు
● రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి



పాన్‌గల్‌లో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

పాన్‌గల్: రాష్ట్రంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం, దొండాయపల్లి గ్రామంలో రూ. 13 లక్షలతో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదులను ఆయా గ్రామాల సర్పంచులు సురేఖ రాములుయాదవ్, విజయలక్ష్మి, జనార్దన్‌గౌడ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన పంచాయతీ భవనాల నిర్మాణాల కోసం రూ. 2 కోట్ల 60 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణానికి రూ. 35 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మరో ఆరు మాసాల్లో రైతులకు 24 గంటల కరెంట్‌ను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

గొల్లకురుమల సంక్షేమం కోసమే గొర్రెల పంపిణీ..

రాష్ట్రంలోని గొల్లకురుమల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రెల పంపిణీ చేపడుతున్నట్లు మంత్రి జూపల్లి పేర్కొన్నారు. దొండాయపల్లి, గోప్లాపూర్ గ్రామాల్లో లబ్ధిదారులకు ఆయన గొర్రెలు పంపిణీ చేశారు. అనంతరం మిషన్‌భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించేందుకు చేపడుతున్న వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో నూతన పంచాయతీ భవనంతో పాటు దొండాయపల్లి పాఠశాలలో అదనపు గదులు ప్రారంభించారు. జమ్మాపూర్‌లో హరితహారంలో భాగంగా మంత్రి మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో గణేష్, ఎంఏవో మధుకర్, ఎంపీడీవో ఆంజనేయులు, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, తహసీల్దార్ చక్రపాణి, ఏపీవో రాములు, ఆర్‌డబ్ల్యుఎస్ పంచాయతీరాజ్ ఏఈలు లక్ష్మీకుమార్, సత్యయ్య, ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, జడ్పీటీసీ రవికుమార్, సింగిల్‌విండో చైర్మన్ బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ ముంతబాస్కర్ యాదవ్, సర్పంచులు జయరాములుసాగర్, కృష్ణయ్య యాదవ్, సత్యం, ఎంపీటీసీలు కిరణ్‌కుమార్‌గౌడ్, రాంచందర్‌యాదవ్, హుస్సేన్, కోఆప్షన్ సభ్యులు యూనిస్ ఖాన్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు యాదవ్, నాయకులు తిరుపతయ్యసాగర్, చంద్రునాయక్, వీరసాగర్, బ్రహ్మయ్య, రాంచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

2019లో నిజమైన బంగారు తెలంగాణ

● ఎమ్మెల్సీ రాంచందర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

అచ్చంపేట: 2019 ఎన్నికలలో కేంద్రంలో తిరిగి నరేంద్ర మోడి ప్రధానిగా ఎన్నికైన తదుపరి తెలంగాణలో నిజమైన బంగారు తెలంగాణ రాష్ట్రంగా పునరుజ్జీవం పోసుకుంటుందని బీజేపీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పేర్కొన్నారు. ఉప్పునుంతల మండలంలోని పెనిమిల్లలో బీజేపీ జెండావిష్కరించిన అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు కుందేళ్ల సైదులుయాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను గందరగోళంలోకి నెట్టిసిందన్నారు. టీఆర్ఎస్ హామీలను విస్మరించడంతో ప్రత్యామ్నాయ పార్టీ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలకు తాము ప్రవేశపెట్టినట్లుగా కేసీఆర్ ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను దారిమళ్లించి తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ నరేందర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుధాకర్‌రెడ్డి, జాతీయ నాయకులు మంగ్యానాయక్, మహిళా మోర్చ అధ్యక్షురాలు ప్రేమలతారెడ్డి, అచ్చంపేట అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్వర్, శంకర్‌జీ, దుర్గాప్రసాద్, అంజి, డాక్టర్ రఘు, సురేందర్, ఎల్లయ్యయాదవ్, శ్రీనునాయక్, శ్రీనుగౌడ్, ఉస్సేన్, వెంకటేష్, శ్రీరాం, మల్లిఖార్జున్, భూపాల్, దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఆటో టైర్ పేలి నలుగురికి గాయాలు

ఉండవల్లి: గద్వాల జిల్లా ఉండవల్లి మండలంలోని పుల్లూరు గ్రా మ శివారులో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైనట్లు హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు. మండ ల కేంద్రానికి చెందిన కృష్ణయ్యగౌడ్, మధుసూదన్‌గౌడ్‌లు ద్విచక్ర వాహనంపై కర్నూలుకు వెళ్తుండగా పుల్లూరు గ్రామశివారులో క్యాతూరుకు వెళ్తున్న ఆటో టైర్ పేలి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా బైక్‌పై వెళ్తున్న ఇద్దరికి, ఆటోలో ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. బాధితుడు అశోక్‌గౌడ్ ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ మాబాషాపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు.

సామాజిక సమ న్యాయ సాధన కోసమే టీ మాస్

● టీ మాస్ ఫోరం జిల్లా ఆవిర్భావ సభలో తమ్మినేని వీరభద్రం



ర్యాలీ నిర్వహిస్తున్న టీ మాస్ నాయకులు

వనపర్తి: తెలంగాణ రాష్ట్రంలో సామాజిక సమన్యాయం సాధించడానికే టీ మాస్ (తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక) ఆవిర్భవించిందని, బడుగు, బలహీన వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగినా టీ మాస్ సైన్యం అక్కడ వాలుతుందని, ప్రభుత్వాన్ని నిలదీస్తుందని టీ మాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్ లో నిర్వహించిన టీ మాస్ ఫోరం జిల్లా ఆవిర్భావ సభకు తమ్మినేని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నూటికి 93 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనారిటీలే ఉన్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఎంబీసీ వర్గానికి చెందిన వాడని, ఆయనకు దేశంలోనే అత్యున్నత పదవి ఉన్నందున బీసీలందరికి రాజ్యాధికారం వచ్చినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలన వల్ల రాష్ట్రం ఏర్పడి మూడున్నర ఏళ్లు అవుతున్నా ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులకంటే ఇంకా అధ్వానంగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావాలనే తప్పుల తడకగా ఉద్యోగ నోటిఫికేషన్లు వేయడం, కోర్టు వాటిని రద్దు చేయడం, ముఖ్యమంత్రి న్యాయస్థానాలు, ప్రతిపక్షాలపై నిందలు మోపడం మామూలైపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో 10 వేల పాఠశాలలను మూసివేసి పేదలకు విద్య అందకుండా, కార్పొరేట్ విద్యాసంస్థల కొమ్ము కాస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ప్రభుత్వం భూ పంపిణీ చేయకుండా ప్రాజెక్టుల పేరుతో పేదల భూములను గుంజుకుంటుందని ఆరోపించారు. ప్రాజెక్టులు, పరిశ్రమలు నిర్మిస్తే వాటివల్ల లబ్ధి పొందేవారు ఎంత సంతోషిస్తారో, భూములను కోల్పోయే వారు అంతకంటే ఎక్కువ సంతోషించేలా పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. జనాభాలో 93 శాతం ఉన్న బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడి, ప్రభుత్వం ముక్కు పిండి వారికి న్యాయం చేయడానికే టీ మాస్ ఫోరం పోరాడుతుందన్నారు. ఇప్పటికే టీ మాస్ ఫోరంలో 281 సంఘాలు చేరాయని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో టీ మాస్ సైన్యం ఉండేలా చేస్తామన్నారు. నేరెళ్ల ఘటనపై టీ మాస్ చేసిన ఆందోళనకు ప్రభుత్వం దిగి వచ్చి ఎస్సైని సస్పెండ్ చేసి విచారణకు ఆదేశాలు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. అంతకు ముందు టీ మాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జేబీ రాజు, జాన్ వెస్లీలు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజలకే రాజ్యాధికారం వస్తుందని దానికోసం టీ మాస్ పోరాడుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అన్ని వర్గాల ప్రజలు పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి సభాస్థలి వరకు ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో జేఏసీ చైర్మన్ వేణుగోపాల్, కన్వీనర్ రాజారాం ప్రకాష్, సీపీఎం నాయకులు ఎండీ జబ్బార్, పుట్ట ఆంజనేయులు పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అఖండ భజన

గద్వాల రూరల్: మండల పరిధిలోని కొండపల్లి గ్రామంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రతి రోజు అఖండ భజన కార్యక్రమం కొనసాగుతున్నది. శ్రీ వీరాంజనేయ దేవస్థానంలో ప్రతి రోజు సాయంత్రం ఈ భజన ప్రారంభం అవుతుందని నిర్వాహకులు రాఘవేంద్రా రెడ్డి, బలరాం ఆంజనేయులు, నర్సింహులు తెలిపారు. ఇలా చేయడం వలన వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో గ్రామం కళకళలాడుతుందని వారి నమ్మకం. అంతే కాకుండా శ్రావణ మాసం సందర్భంగా వెలిగించి అఖండ దీపం వెలుగుతూ అందరి జీవితాలలో వెలుగు నింపాలని ఇలా ప్రతిరోజు అఖండ భజన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

కరుణించిన వరుణుడు



- పంటలకు ప్రాణం పోసిన వాన
- పత్తి, వరి సాగుకు ఉపయోగం
- మెట్ట రైతులకు ఊరటనిచ్చిన వాన
- కళకళలాడుతున్న పంట పొలాలు

కేటీదొడ్డి: మండలంలోని రైతులను వరుణ దేవుడు ఎట్టకేలకు కరుణించాడు. దాదాపుగా రెండు నెలలుగా వర్షాలు లేకపోవడంతో ఎండుముఖం పట్టిన వరి, పత్తి, కంది, ఆముదం, మొదలైన పంటలు గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షంతో తిరిగి ప్రాణం పోస్తున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో జోరుగా వర్షాలు కురియడంతో రైతులు తమ వ్యవసాయ పనులను ప్రారంభించారు. విత్తనాలను విత్తి మొలకెత్తే దశలో వర్షాలు కురవలేదు. దీంతో రైతన్నలు ఆందోళన చెంది ఎండలకు వాలిపోతున్న పంటలను చూసి దిగాలు చెందారు. కొందరు రైతులు సమీప బోరుల నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకువచ్చి పంటలను కాపాడుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయే దుస్థితికి చేరుకున్నాయి. వరి పంట సాగుకు రైతన్నలు సిద్ధం అయినప్పటికి నీరు లేక వర్షం కోసం ఎదురుచూడసాగారు. వరినాట్లు వేయడానికి నార్లు పోసుకుని సిద్ధంగా ఉండగా

కేటీదొడ్డిలో కళకళలాడుతున్న పత్తి పంట

వర్షాలు ముఖం చాటేయడంతో నాట్లు వేయలేదు. ఆలస్యం అవుతున్న కొద్ది వరినారు ముదురుతుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వర్షాకాలం ప్రారంభమైన సరిగా వర్షాలు కురువకపోవడంతో బోరు బావుల్లో నీరు అడుగంటి భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయి. వర్షాలు లేక పంటలు ఎండుముఖం పట్టి దిగుబడి తగ్గుతుందని భావిస్తున్న తరుణంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షంతో పంటలకు ఎంతో ఊతమిచ్చినట్లయింది. పంటల సాగుకోసం వేలల్లో పెట్టుబడులు పెట్టిన రైతన్నలు ఈ వర్షంతో ఎంతో ఊరటచెందుతున్నారు.



వరినాట్ల కోసం ట్రాక్టర్‌తో కరిగేట్ చేస్తున్న దృశ్యం

ఇంటర్వ్యూ

నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తాం

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంబక్క



కేటీదొడ్డి: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం, భోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంబక్క అన్నారు. శనివారం ఆమె ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు తెలిపారు.

మండలంలో ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి?

మండలంలో 40 మెయిన్ సెంటర్లు, 10 మిని సెంటర్ల చొప్పున మొత్తం 50 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి.

సొంత భవనాలున్నవి ఎన్ని, అద్దె గదుల్లో నిర్వహిస్తున్నవి ఎన్ని?

16 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయి. ఏడు కేంద్రాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నాం. 27 కేంద్రాలు గ్రామ పంచాయతీ,ప్రభుత్వపాఠశాలల్లో నిర్వహిస్తున్నాం.

అంగన్ వాడీ కేంద్రాల్లో తగినంత సిబ్బంది ఉన్నారా?

కేటీదొడ్డిలో 1వ సెంటర్‌లో, కుచినెర్లలో 2,3వ సెంటర్‌లో, మైలగడ్డ, ఇర్కిచేడు, ఇర్కిచేడుతండ,సొంపురం,తూర్పుతాండా, వాగుతండా, తోటతాండా, సిద్దోనుపల్లి తాండా, సిద్దోనుపల్లి, ముసల్‌దొడ్డి, శివరంగాపురంలో టీచర్లు లేరు. అలాగే మండలంలో 12 మంది ఆయాలు లేకపోవడంతో ఇంఛార్జీలకు బాధ్యతలు అప్పగించాం.

ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న పౌష్టికాహారం వివరాలు?

బియ్యం, పప్పు, వంటనూనె, కోడిగుడ్లు, మురుకులు, బాలామృతం, ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్నాయి.

వాల్మీకి విగ్రహానికి రూ.20వేలు వితరణ



తుమ్మలపల్లిలో వాల్మీకి విగ్రహం కోసం రూ.20వేల నగదు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు బాసుశ్యామలహన్మంతు

గట్టు: రామాయణం రచించిన వాల్మీకి మహర్షి విగ్రహాలను గ్రామంలో ప్రతిష్ట చేయాలని గట్టు జెడ్పీ టటీసీ సభ్యురాలు బాసుశ్యామలహన్మంతు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామాన్ని ఆమె సందర్శించి వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠాపన కోసం నిర్మాణం చేపట్టిన మండపాన్ని ఆమె పరిశీలించారు. త్వరలో ప్రతిష్ఠించనున్న వాల్మీకి విగ్రహానికి రూ.20వేల నగదును ఆమె అందజేశారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు తన వంతుగా సహాయం అందిస్తామని ఆమె పేర్కొన్నారు. బల్గెరహన్మంతు నాయుడు, సింగల్‌విండో మాజీ చైర్మెన్ నర్సన్న, వాల్మీకిలు పాల్గొన్నారు.

హరితహారంలో భాగస్వాములు కావాలి

● టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గట్టు: తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారంలో అందరు భాగస్వాములు కావాలని టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి బండ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శనివారం తుమ్మలచెర్వు గ్రామంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ నర్సమ్మతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు మానవాళి జీవితంతో ముడిపడి ఉన్నాయని చెట్లు ఉంటేనే మానవుడు బ్రతకగలడని ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి శివన్న, వైస్ ఎంపీపీ విజయ్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సురేష్‌శెట్టి, ఆలూరు సర్పంచ్ అంజనమ్మ, ఉప్పరి శ్రీనాథ్, ఆలూరు తిమ్మప్ప, అంగన్ వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, తదితర గ్రామప్రజలు పాల్గొన్నారు.



తుమ్మలచెర్వు గ్రామ శివారులో మొక్కలు నాటుతున్న టీఆర్ఎస్ నాయకులు

విద్యుదాఘాతంతో మహిళకు గాయాలు



పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు



గాయాలపాలైన మరమ్మత్తమ్మ

కేటీదొడ్డి: మండలపరిధిలోని నందిన్నె గ్రామంలో వ్యవసాయ పనులు చేస్తున్న మహిళకు ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి మహిళకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే నందిన్నె గ్రామంలో తన సొంత వ్యవసాయ పొలంలో పనులు చేస్తున్న మరమ్మత్తమ్మ(16)వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్‌కు గురై రాయిచూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. గత వారం రోజులుగా వ్యవసాయ పొలంలో విద్యుత్ తీగలు కిందికి వేలాడబడి ఉన్నాయని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించిన స్పందించలేదని శనివారం రోజు వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి మహిళకు గాయాలయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తీగలను సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మురుగుతో అవస్థలు

మల్దకల్: మండల పరిదిలోని వివిధ గ్రామాలలో పారిశుధ్యం లోపించింది. మురుగును ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు తీసుకోవలసిన పంచాయతీలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. దీంతో గ్రామాల్లో మురుగు పేరుకపోయి దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు ఇబ్బందులపాలవుతున్నారు.ప్రతిపల్లెవికాసంలోనూ మురుగును తొలగించాల్సిందిగా అన్ని గ్రామాల ప్రజలు అధికారులకు మనవి చేస్తూనే ఉన్నారు. అయినా అధికారులు స్పందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాటికుంటలోని రామాలయం దగ్గర పేరుకుపోయిన మురుగు భక్తులకు ఇబ్బంది కల్గిస్తుండగా బిజ్వారంలో గ్రామంలో పేరుకుపోయిన మురుగు పలువురి అవస్థలకు దారితీసిన విషయం పాఠకులకు విదితమే. మల్దకల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల ముందు చేరిన మురుగు పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు ఇబ్బంది కలుగజేస్తుంది.అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాలలో మురుగును తొలగించడానికి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



బిజ్వారం గ్రామంలో నిల్వ ఉన్న మురుగునీటి గుంట

'ఆచార్య కోదండరాంపై దాడి అప్రజాస్వామికం'

గద్వాలటౌన్: అమరుల స్ఫూర్తియాత్ర చేపట్టిన టీజేఏసీ చైర్మెన్ ఆచార్య కోదండరాం తదితరులపై టీఆర్ఎస్ కార్యకర్తలు దాడికి దిగడం అప్రజాస్వామికమని పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి గంజిపే టరాజు అన్నారు. శనివారం పట్టణంలోని రామిరెడ్డి స్మారక గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకుడు ప్రభాకర్ కామారెడ్డి యాత్రలో పాల్గొన్న కోదండరాంపైన ఇతర విద్యార్థి నాయకులపైన టీఆర్ఎస్ కార్యకర్తలు గూండాల్లా దాడి చేయడం వెనుక ప్రభుత్వ ప్రోత్సాహం ఉందని ఆరోపించారు. దానికి బాధ్యులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు హాలీంపాష, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

21న టీఎన్ జీవో భవన్ లో కవి సమ్మేళనం

గద్వాలటౌన్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 21న స్థానిక టీఎన్ జీవో భవన్ లో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని జాగృతి జిల్లా కన్వీనర్ వెంగల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఏర్పడిన జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో తొలి ప్రయత్నంగా నడిగడ్డకు చెందిన కవులు, సాహితివేత్తలతో నిర్వహించే సమ్మేళనంలో పాల్గొను కవులు తమ పేర్లను 7893939887 కు సంప్రదించాలన్నారు.

వంట గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ సమాచార ఫోన్ నెంబర్లు 08546278365, 9515641645, 7013959880

వంట గ్యాస్ సిలిండర్ ఆన్‌లైన్ బుకింగ్ కోసం 9666023456

సినిమా గైడ్



భువనేశ్వర్ - లై
శివసాయి - జయ జానకి నాయక
మాధవ్ - నేనే రాజు నేనే మంత్రి

కూరగాయల ధరలు



టమాట	50	చిక్కుడు	60
వంకాయ	60	ఉల్లి	40
కాకర	40	బీన్స్	60
బెండ	30	బీట్‌రూట్	60
దొండ	40	పచ్చిమిర్చి	40
ఆలు	30	క్యారెట్	80
క్యాబేజీ	30	ముల్లంగి	60
కాలీఫ్లవర్	50	బీరకాయలు	30
క్యాప్సికం	50	దోసకాయ	40

రేపటి నుంచి

షాలీ పహిల్వాన్ దర్గా ఉర్సు

- గంధంతో ప్రారంభం కానున్న 767వ ఉత్సవాలు
- ముమ్మరంగా జరుగుతున్న ఏర్పాట్లు
- నాలుగు రోజుల పాటు జరిగే ఉర్సుకు పెద్ద సంఖ్యలో తరలిరానున్న భక్తజనం

అలంపూర్: కులమతాలకతీతంగా సాగే అలంపూర్ మండలకేంద్రంలోని హజరత్X సయ్యద్‌షా అలీ బాదేషా అబ్బాస్ హుసేనీ ఖుద్దూస్ హిరాతుల్ హాజీజ్‌షా అలీ పహిల్వాన్X రహమతుల్లా.. అలైహి (షాలీపహిల్వాన్) దర్గా 767వ ఉర్సు ఉత్సవాలు సోమవారం గంధంతో ఘనంగా ప్రారంభం కానున్నాయి. ముందుగా గంధంను గుల్బర్గా నుంచి నుంచి కర్నూలు చిన్న మార్కెట్ వద్ద ఉన్న దర్గాకు తీసుకొస్తారు. అనంతరం అక్కడి నుంచి గంధం రోజు రాత్రి 7.30గంటలకు అలంపూర్‌లోని ముతవల్లి ఉరుసు ముంతాజిమ్ ఆల్‌చిస్తీ అల్‌నఖ్షస్ బంధి ఇంటికి తీసుకొస్తారు. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయానికి తెచ్చి అక్కడ ఇజ్‌లాగ్ ఖవ్వాలి కచేరి చేసి అనంతరం గంధాన్ని సయ్యద్ సలీముద్దీన్ ఖాద్రీ సయ్యద్‌ముజీబుద్దీన్ ఖాద్రీ సాహెబ్ తీసుకొని సర్‌ముబారక్ దర్గాకు తీసుకెళతారు.

15న చిన్న కిస్తీ

ఈనెల 15 మంగళవారం సాయంత్రం 6 గంటలకు జరిగే ఉరుసును చిన్నపిల్లల ఉరుసుగా జరుపుకుంటారు. దర్గా దగ్గర ఉన్న ధోనిలోకి భక్తులు తిను బండారాలను వేస్తారు. అక్కడే చిన్న చిన్న పహిల్వాన్‌లు ధోనిలో వేసిన ప్రసాదం కొరకు ఎగబడతారు. దర్గాలో ఉన్న సయ్యద్‌షా అలీ సమాధిని హిందూ ముస్లింలు దర్శించుకుని మొక్కుబడులను తీర్చుకుంటారు. రాత్రి 10గంటలకు ప్రత్యేక ఖవ్వాలి నిర్వహిస్తారు.


16న పెద్ద కిస్తీ..

16వ తేదీన దర్గా వద్ద ఉర్సును ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో పెద్దకిస్తీలు చాలా ఆర్భాటంగా చూడముచ్చటగా భక్తులకు కనువిందు చేస్తాయి. దర్గాలో ఉన్న ధోనిలో ఆండాలో తీసుకొచ్చిన పలావును వేస్తారు. ఈ వేడి వేడి పలావన్నం కోసం పెద్ద పహిల్వాన్‌లు ఎగబడతారు. ధోనిలో వేసిన పలావన్నాన్ని చుట్టూ ఉన్న వేలాదిమంది భక్తులకు విసిరేస్తారు. ఈ అన్నం దొరికిన భక్తులను చాలా అదృష్టంగా భావిస్తారు. పెద్దకిస్తీలో పాల్గొనే పెద్ద పహిల్వాన్‌లకు ముందుగా ధోనిలో తహసీల్దార్ కార్యాలయం నుంచి సర్కార్ ఆండాలో తెచ్చిన పలావన్నం వేయడం ఆనవాయితీ. పెద్దకిస్తీలను చూడటానికి కర్నూలు, హైదరాబాద్, రాయిచూర్‌ల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఉరుసులో ఎక్కువగా హిందువులు పాల్గొంటారు.

17న మహిళల ఉరుసు..

17వ తేదీన (చివరి రోజున) జరిగే ఉర్సు ఉత్సవాలను ప్రత్యేకంగా మహిళల ఉరుసుగా జరుపుకుంటారు. ఇందులో స్థానికులు వివిధ దూర ప్రాంతాల నుంచి బంధుమిత్రులను పిలిపించుకుని వారిలో చిన్న పిల్లలకు, ఆడపడచులకు గాజులు, ఆటవస్తువులు కొనిస్తారు. చివరి రోజు కేవలం మహిళలు మాత్రమే పాల్గొంటారు.


షాలీ పహిల్వాన్ దర్గా


దర్గాలోని షాలీ పహిల్వాన్ సమాధి

ఉత్సవాలకు దర్గాల ముస్తాబు..

నాలుగు రోజుల పాటు జరిగే ఉరుసు సందర్భంగా చిన్న దర్గా నుంచి పెద్ద దర్గా వరకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. విద్యుత్X వెలుగులు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

భక్తులకు బస్సు, రైలుసౌకర్యం..

దర్గా ఉర్సుకు వచ్చే భక్తుల రవాణా కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు, రైళ్ల సౌకర్యాలు ఉన్నాయి. కర్నూలు బస్టాండు నుంచి అలంపూర్ వరకు 32కిలోమీటర్లు. అలంపూర్ చౌరస్తా నుంచి అలంపూర్‌కు 12కిలోమీటర్లు. ఆయా రూట్లల్లో నిత్యం బస్సులు తిరుగుతుంటాయి. ఇక హైదరాబాద్ నుంచి అలంపూర్‌చౌరస్తాకు, గద్వాల నుంచి అలంపూర్‌కు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశారు. రైలుకు వచ్చే వారికి అలంపూర్ జోగుళాంబ రైల్వేహాల్ట్ వరకు రైలు సౌకర్యం కలదు.

పోలీసు బందోబస్తు ...

దర్గా ఉరుసు సందర్భంగా 4రోజుల పాటు ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేయనున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నారు.

ఇంటర్వ్యూ

చేనేతల అభ్యున్నతికి కృషి

- నారాయణ, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు, రాజోలి



రాజోలి: రాజోలి మండల చేనేత సహకార ఉత్పత్తి సంఘం అభివృద్ధే తన లక్ష్యమని, మండలంలోని చేనేతల అభ్యున్నతి కోసం శ్రమిస్తున్నానని చేనేత సహకార సంఘం మండల అధ్యక్షుడు ధోత్రి నారాయణ అన్నారు. ఆయన్ను శనివారం ఆంధ్రజ్యోతి పలకరించగా పలు విషయాలు వెల్లడించారు.

రాజోలి చేనేత సంఘంలో ఏఏ వస్త్రాలు తయారవుతున్నాయి?

ముఖ్యంగా తువాళ్లు, దోమతెరలు, దుప్పట్లు, కాటన్‌చీరలు, పట్టుచీరలు, సీకో చీరలు,వంటివి ఎక్కువగా తయారవుతాయి.

చేనేత రుణాలు మాఫీపై మీ అభిప్రాయం ?

చేనేత కార్మికులు వరదల కారణంగా ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వారికి రుణమాఫీ చేయడం వల్ల కొంత మేలవుతుంది. ప్రభుత్వం రుణమాఫీపై ఇప్పటిక వరకు ఎలాంటి గైడెన్X్స ఇవ్వలేదు.

చేనేతల అభ్యున్నతికి ఎలాంటి పథకాలు అవసరం?

ప్రధానంగా ముడి సరుకు అయిన పట్టు , రేషం , వన్నెలేయుటకు కావలసిన రంగులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇవ్వాలి. అది కూడా చేనేత కార్మికులకు మాత్రమే వర్తించాలి. మాస్టర్ వీవర్సుకు ఇవ్వకూడదు.

చేనేత సంఘం నుంచి కార్మికులు గతంలో తీసుకున్న రుణాలు మాఫీ అయ్యే సుచనలు ఉన్నాయా?

మా సంఘంలో కార్మికులు రుణాలు తీసుకుని కట్టలేని పరిస్థితి ఉంది. కావున ప్రభుత్వం మాఫీ చేస్తే బాగుంటుంది.

స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఇన్X చార్జి కమిషనర్ యాదగిరి

అయిజ టౌన్: నగర పంచాయతీలోని ప్రతి వార్డులో ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్లు నిర్మించుకుని పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలని నగర పంచాయతీ కమిషనర్ యాదగిరి సూచించారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం ఆయన సిబ్బంది, కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పట్టణాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అందరూ సమన్వంగా ముందుకుపోతూ సమస్యల్ని పరిష్కరించాలని సూచించారు. అనంతరం కమిషనర్‌ను కౌన్సిలర్లు శాలువా. పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నాగన్‌గౌడ్, మేనేజర్ వెంకటయ్య తదితరులు పేర్కొన్నారు.

'నీటిని నిల్వ ఉంచకండి'

మానవపాడు: ఇంటి ఆవరణలో నిలువ ఉన్న నీటిని తొలగించుకోవాలని వైద్య,ఆరోగ్యశాఖాధికారులు సూచించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన అధికారులు హరినాథ్, త్రినాథ్, రాజేంద్ర శనివారం అమరవాయి గ్రామాన్ని పరిశీలించారు. మండల వైద్య సిబ్బందితో కలిసి వారు రెండు టీంలుగా ఏర్పడి ప్రతి ఇంటికీ తిరిగి పరి శీలించారు. నీరు నిల్వ చేసుకున్న గృహాల వారికి అవగాహన కల్పించి వాటిని పారబోయించారు. పాత టైర్లు, వృథాగా పడవేసిన టెంకాయల్లో నిల్వ ఉన్న నీటిలోనూ, మురుగు కాలువలోనూ లార్వా ఏర్పడు తుందని , దీని నుంచి ప్రమాదకర దోమలు వృద్ధి చెందుతాయని వారు తెలిపారు. కనుక ఎవరూ కూడా నీటిని నిల్వ ఉంచకుండా పాత్రలను తదితర వాటిని పొడిగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అబిదుల్లా, చంద్రన్న, ఏఎన్ఎం మాబీ తదితరులు ఉన్నారు.

వర్షం కోసం రైతుల పూజలు

అయిజ: మండలంలోని ఉప్పల గ్రామంలో రైతులు వర్షం కోసం శనివారం పూజలు నిర్వహించారు. వర్షాలు కురువక పంటలు వట్టిపోతుండటంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. దీంతో వరుణుడి కరుణ కోసం పూజలు, అభిషేకాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. అందులో భాగంగా ఉప్పల గ్రామస్తులు, రైతులు కాడెద్దులతో తుంగభద్ర, కృష్ణా నదులకెళ్లి అక్కడి నుంచి జలాన్ని ఊరేగింపుగా తెచ్చారు. అనంతరం వాటితో గ్రామంలోని శివాలయంలో గల శివుడికి అభిషేకం చేశారు. తర్వాత ఊరి బయట తాండ్రపాడు రహదారిలో ఉన్న వొర్రెల్లి తిమ్మప్ప ఆలయానికి 11 కాడెద్దులతో ఊరేగింపుగా వెళ్లి స్వామికి నదుల నీటితో అభిషేకాలు చేసి అర్చనలు చేశారు. తదానంతరం నైవేద్యాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని వేడుకున్నారు.

వడ్డేపల్లి: మండలంలోని కొంకల గ్రామానికి చెందిన రైతులు శనివారం కాడెద్దులతో మండలకేంద్రంలోని మాధవస్వామి ఆలయానికి ఊరేగింపుగా బయలుదేరారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి, తిరిగి కొంకల ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి పూజలు జరిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని దేవుళ్లను వేడుకున్నారు. గ్రామం నుంచి సుమారు 50కాడెద్దులతో 20 కిలోమీటర్ల దూరంలోని వడ్డేపల్లికి వచ్చి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


కాడెద్దులతో వడ్డేపల్లికి ఊరేగింపుగా వెళ్తున్న కొంకల గ్రామ రైతులు

ఉట్టి కొట్టిన చిన్నారులు


ఉట్టి కొట్టే కార్యక్రమములో పాల్గొన్న చిన్నారులు

అయిజ: కృష్ణాష్టమి వేడుకలు సోమవారం జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి ప్రైవేటు పాఠశాలలో శనివారం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందరర్భంగా పలువురు చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించారు. అనంతరం ఉట్టి కొట్టి సంబురాలు జరుపుకున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

చెంచులకు మెరుగైన వైద్యం

- రాష్ట్రంలో వైద్య సిబ్బంది పనితీరు భేష్
- మన్ననూర్ వైద్య శాలలో పరిశీలన
- బాలింతకు కేసీఆర్ కిట్టు పంపిణీ
- తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ తివారి

మన్ననూర్(అమ్రాబాద్): నల్లమల ప్రాంతంలో జీవిస్తున్న చెంచు, గిరిజనులకు మరింత మెరుగైన వైద్య సేవలు రాష్ట్రంలో అందుతున్నాయని వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ తివారి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్ గ్రామంలోని ప్రాథమిక వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అన్ని వార్డులను పరిశీలించారు. వైద్య సేవలు మరింత ముందుకు తీసుకెళ్ళే విధంగా వైద్య సిబ్బంది సిద్ధంగా ఉందని, సేవలను మరింత స్థాయిలో పెంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. గతంలో గర్భిణిలకు కాన్పులు కావాలన్నా చాలా రకాలుగా ఇబ్బందులు పడేవారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రత్యేక వైద్య కేంద్రాల్లో గర్భిణి కాన్పులు 4లక్షలకు పైగానే ఉన్నాయని, గతంలో 2లక్షలుదాటేవి కావని గుర్తు చేశారు. అనంతరం వైద్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు.

అనంతరం అమ్రాబాద్ మండలం మన్ననూర్ పీహెచ్‌సీలో ప్రసవించిన ఓ మహిళను ఆయన ఆప్యాయంగా పలకరించారు. ప్రసవం ఎక్కడ జరిగిందమ్మా.. పిల్లా పాపలు ఆరోగ్యంగా ఉన్నారా.. మీ అకౌంట్‌లో డబ్బులు పడుతున్నాయా ? అని అడిగారు. డబ్బులతో ఏం చేస్తారని ఆమె భర్తను అడగ్గా ప్రైవేట్ ఆసుపత్రిలో చూపిస్తామని సమాధానం ఇవ్వడంతో ఆయన అలా కాదయ్యా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలున్నాయని, వినియోగించుకోవాలని, కేసీఆర్ కిట్‌ను సద్వినియోగం చేసుకొని ఆ డబ్బులతో పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చూపించుకోవాలని సూచించారు.

ఐటీడీఏ ద్వారా వైద్య సేవలను అందించాలి : సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు, మన్ననూర్

గతంలో ఐటీడీఏ ద్వారా ఒక డీఎంహెచ్‌ఓతోపాటు స్టాఫ్‌నర్స్, ఏఎన్‌ఎంను నియమించి చెంచు గూడాలలో వైద్య సేవలందించేలా ఏర్పాటు చేశారని, గత మూడునాలుగేళ్లనుంచి ఈ వ్యవస్థ నీరుగారడంతో ఈ విషయాన్ని



సీఎం కేసీఆర్ కిట్టును పంపిణీ చేస్తున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ తివారి

సంబంధిత అధికారులకు తెలియపరిచామని, ప్రస్తుతం మీరు కూడా చర్యలు తీసుకొని ఐటీడీఏ ద్వారా అప్పటి లాగే అన్ని పోస్టులను ఏర్పాటు చేయాలని మన్ననూర్ సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు, ముఖ్య కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఐటీడీఏ పీఓగా విధులు నిర్వహించానని, కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేశానని, ఈ ప్రాంతంపై చాలా పట్టు ఉందని, తప్పకుండా చెంచులకు మెరుగైన వైద్యం అందించేందుకు అధికారులతో మాట్లాడి సేవలందిస్తామన్నారు. ఆశావర్కర్లతో పాటు ఏఎన్‌ఎంలకు వేతనాలు పెంచే ఆలోచనలో ఉన్నామని హామీ ఇచ్చారు.

నల్లమల ప్రాంతంలో మెరుగైన వనమూలికలున్నాయని, అందుకు గతంలోనే ఈ ప్రాంతంలో అయుర్వేదిక్ వైద్యశాలను నెలకొల్పారని డాక్టర్ జాన్సన్ తెలంగాణ రాజేష్ తివారికి విన్నవించారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న ఆయుర్వేదిక్ దవాఖానకు మన్ననూర్, కొండనాగుల, సిద్దాపూర్, వెంకటేశ్వర్లబావికి సంబంధించిన సొంత భవనాలు గత 36 సంవత్సరాలుగా లేకపోవడంతో పాత ఇళ్ళల్లో వైద్యం అందిస్తున్నామని, ఆయుర్వేదిక్ వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరగా సుముఖంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుధాకర్ లాల్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రవిశంకర్, ఏడీఎం వెంకట్, డీఐఓ శాయినాథ్, ఉప మలేరియా నివారణ అధికారి అశోక్‌ప్రసాద్, డాక్టర్‌లు రూప, అనూష, ప్రశాంత్‌కుమార్, వైస్ ఎంపీపీ సంబుశోభ, టీఆర్ఎస్ నాయకులు జూలూరి సత్యనారాయణ, సంబువెంకటరమణ, వైద్య సిబ్బంది ఉన్నారు. అమ్రాబాద్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దోమలపెంట ఎస్సై కృష్ణయ్య, పదర ఎస్సై రాంబాబులు బందోబస్తు పర్యవేక్షించారు.

కేసీఆర్ కిట్ల పంపిణీకి రూ.600కోట్లు

కల్వకుర్తి అర్బన్ : రాష్ట్రంలో కేసీఆర్ కిట్ల పంపిణీకి రూ.600కోట్లు మంజూరయ్యాయని రాజేశ్వర్‌తివారి తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో 4లక్షల మంది గర్భిణీలు వైద్యం కోసం రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారన్నారు. కల్వకుర్తిలోని ప్రభుత్వాసుపత్రిని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులను, పరిసరాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న మౌళిక వసతులు, కావాల్సిన అవసరాల గురించి ఆసుపత్రి ఇన్‌చార్జి వైద్యులు శివరాం, జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో రోగుల సంఖ్య పెరుగుతోందని, అందుకు అనుగుణంగా ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేసేందుకు మూడు రోజుల్లో 2100 పోస్టులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నోటిఫికెషన్ రానుందని పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కావాల్సిన మౌళిక వసతుల నివేదికను ఇవ్వాలని కమిషనర్‌ను ఆదేశించారని రాజేశ్వర్‌తివారి తెలిపారు. నివేదిక అందగానే అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

- మరో ఇద్దరి పరిస్థితి విషమం



మృతి చెందిన డ్రైవర్ హనుమంతు



మృతి చెందిన ప్రభుదాసు

ఇటిక్యాలరూరల్ : జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోరరోడ్డు ప్ర మాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఆగి ఉన్న డీసీఎంను ఒక పత్రిక వ్యా ను ఢీకొట్టడంతో డ్రైవరుతోపాటు మరోవ్యక్తి సంఘటన స్థలంలోనే మృత్యువాత పడ్డారు. ఈ ఘటనకు డ్రైవరు నిద్రావస్థే కారణమని పోలీసులు చెబుతున్నారు. ఇటిక్యాల ఎస్ఐ జగదీష్ కథనం ప్రకా రం బొలెరో మ్యాక్సీ పేపర్ తీసుకుని మహబూబ్‌నగర్ నుంచి నలుగురు ప్రయాణికులతో బయల్దేరింది. బీచుపల్లి దగ్గర రోడ్డుపక్కన నిలిచిఉన్న డీసీఎంను ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. దీంతో డ్రైవ ర్ హనుమంతు (50) కర్నూలు జిల్లా మూడిమళ్ల గ్రామానికి చెందిన ప్రభుదాసు(40)అక్కడికక్కడే మృతి చెందారు. ప్రభుదాసు భార్య శ్యామల పరిస్థితి విషమంగా ఉంది. అలాగే లక్ష్మీదేవి, ఏసురత్నం భార్యభర్తలు. వీరిలో లక్ష్మీదేవి పరిస్థితి కూడా విషమంగా ఉండగా యేసు రత్నం కాలు విరిగింది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గద్వాల ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించినట్లు వైద్యసిబ్బంది పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని డీఎస్పీ బాలకోటి పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



ప్రమాదానికి గురైన బొలెరో మ్యాక్సీ

వేర్వేరు చోట్ల విద్యుదాఘాతంతో ముగ్గురి మృతి

ధరూర్/బల్మూరు/సిర్సవాడ(నాగర్‌కర్నూల్‌క్రైం): విద్యుదాఘాతానికి ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లాలో ముగ్గురు వ్యక్తులు బలయ్యారు. వారిలో ఇద్దరు రైతులు కాగా మరొక వ్యక్తి ఉన్నాడు. జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం అల్వాలపాడులో రైతు మృతిచెందగా, తాడూరు మండలంలోని సిర్సవాడ గ్రామంలో యువ రైతు శేఖర్‌గౌడ్ అసువులు బాశాడు. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్‌మండలం నందివడ్డెమాX లో ఒకరు మరణించారు. వివరాల్లోకి వెళితే మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన శ్రీనివాసులు(48) తన అత్తగారి ఊరైన ధరూర్ మండలం అల్వాలపాడులో స్థిరపడ్డారు. గ్రామంలో తమకున్న వ్యవసాయ పొలాన్ని సాగు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. శనివారం ఉదయం ఆయిల్ ఇంజనX మోటార్‌ను సరిచేస్తుండగా పక్కనే ఉన్న ట్రాX్సఫార్మర్‌కు విద్యుతX వైర్లు అర్త్ కావడంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. గట్టిగా కేకలు వేయగా పక్కనే ఉన్న కుమారుడు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం గద్వాలకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించి భార్య సరోజమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కేశవరావు తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమారులు ఉన్నారు.



రైతు శేఖర్ గౌడ్ మృతదేహం

అలాగే నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం తమ్మన్‌పేట గ్రామానికి చెందిన మద్యనగడ్ల రామకృష్ణ(28) అనే వ్యక్తి ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య వరలక్ష్మి, బల్మూర్ ఎస్సై వెంకన్న వివరాల ప్రకారం శనివారం ఉదయం బహిర్భూమికి వెళ్లి గ్రామ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర వెదురుబొంగును పట్టుకోగా విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

విద్యుదాఘాతానికి యువ రైతు చుక్కశేఖర్‌గౌడ్(28) మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తాడూరు మండలం సిర్సవాడ గ్రామంలో శనివారం సాయంత్రం చోటు చేసుకున్నట్లు ఇనX చార్జి ఎస్సై కనకయ్య తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గ్రామ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు పేర్కొన్నారు. శేఖర్ గౌడ్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యుల రోదలను పలువురిని కంటతడి పెట్టించాయి. గ్రామంలో అందరితో సఖ్యతగా ఉండే శేఖర్‌గౌడ్ ఆకస్మిక మృతి అందరినీ కలచివేస్తోంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. మృతుడికి భార్య పావని, మూడు సంవత్సరాల కుమారుడు జట్విన్‌లు ఉన్నారు.



రైతు శ్రీనివాసులు మృతదేహం



రామకృష్ణ మృతదేహం

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా హరిలాల్ నాయక్



కొల్లాపూర్ రూరల్: బీజేపీ యువమోర్చా కొల్లాపూర్ మండల అధ్యక్షుడిగా హరిలాల్ నాయక్‌ను శనివారం ఆ మోర్చా అసెంబ్లీ కన్వీర్ రమేష్‌రాథోడ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హరిలాల్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడతామని స్పష్టం చేశారు.

సినిమా సమాచారం

వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : లై

టీడీపీ బలోపేతానికి కృషి

- ఆ పార్టీ మండల అధ్యక్షుడు కురుమూర్తి

పెద్దకొత్తపల్లి: మండలవ్యాప్తంగా టీడీపీ బలోపేతానికి కృషి చేస్తున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జె.కురుమూర్తి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ బీసీల పార్టీ అని అనేక మంది బీసీ నేతలు టీడీపీతోనే రాజకీయ అరంగ్రేటం చేశారన్నారు. టీడీపీ బీసీల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని పేర్కొన్నారు. బీసీల ఆత్మగౌరం టీడీపీతోనే పెరిగిందన్నారు. పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేసి బానిసత్వాన్ని రూపు మాపిందన్నారు. టీడీపీ పార్టీకి నాయకులు మోసం చేసి వెళ్లినా బడుగులు పార్టీ వెన్నంటేఉన్నారని పేర్కొన్నారు. ఎప్పటికైనా బడుగు, బలహీన వర్గాలకు ఉత్తమ పాలన అందించేది టీడీపీనేనని స్పష్టం చేశారు.

పెండింగ్ ఉపాధి కూలీల డబ్బులను చెల్లించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి

కోడేరు: ఉపాధి హామీ కూలీలకు ఇవాల్సిన పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నెలలు గడుస్తున్నా ఉపాధిహామీ కూలీలకు రావాల్సిన డబ్బులను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కూలీలు వలసలు వెళ్లకుండా ఉన్న ఊరిలో కూలీ చేసుకొని మూడు పూటలా భోజనం చేయాలనే ఉద్దేశ్యంతో అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంను ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పథకంను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. అందుకే ఉపాధి కూలీలకు కూలీ డబ్బులు చెల్లించకుండా నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కూలీలకు రావాల్సిన డబ్బులు చెల్లించాలన్నారు.

150 కిలోల నల్లబెల్లం పట్టివేత

కోడేరు : సింగాయిపల్లి గ్రామపంచాయతీ వాల్యానాయక్‌తండా రాత్లావత్ రవి, ముడావత్ భాస్కర్, కేత్లావత్ భాస్కర్, మూడావత్ తిరుపతిలు హైదరాబాద్ నుంచి అక్రమంగా 150 కిలోల నల్లబెల్లాన్ని తండాకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు సాయంత్రం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఒమిని వ్యాన్‌ను పోలీసులు తనిఖీ చేయడంతో 150 కిలోల బెల్లం గుట్టురట్టయింది. దీంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై షేక్ షఫీ తెలిపారు. పట్టుబడిన బెల్లాన్ని కొల్లాపూర్ ఎక్సైజ్ అధికారులకు అప్పజెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

సర్దార్ పర్వాయ్ పాపన్న గౌడ్ జయంతి పోస్టర్ విడుదల

కొల్లాపూర్: సర్దార్ పర్వాయ్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఈ నెల 18న ఘనంగా నిర్వహించాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు సురగౌని వెంకటస్వామి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని ఎన్నన్ బెట్ల గ్రామంలో గ్రామ గౌడ సంఘం కమిటీని ఏకగీ్రవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా ఎల్. గోవింద్ గౌడ్‌ను ఎన్నుకున్నట్లు వెంకటస్వామి తెలిపారు. అనంతరం సింగోటం గ్రామంలో సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ జయంతి పోస్టర్లను విడుదల చేశారు. ప్రభుత్వం గౌడ కులస్తుల సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో నరేందర్‌గౌడ్, రామకృష్ణ గౌడ్, ఈశ్వరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు

కొల్లాపూర్ రూరల్: వర్షాధారంపై ఆధారపడి పంటలను సాగు చేసుకున్న రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొల్లాపూర్ మండల పరిధిలో ముక్కిడిగుండం, మొలచింతలపల్లి, నార్లాపూర్ తదితర గ్రామాల్లో వర్షాధారంపై రైతులు పంటలు సాగు చేశారని పేర్కొన్నారు. అయితే వర్షాలు పడకపోవడంతో రైతుల పెట్టుబడి కుడా రాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ముందుకు రావాలని పేర్కొన్నారు.

'గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలి'

ఎల్లూరు: కొల్లాపూర్ మండల పరిధిలోని గిరిజనులను ఆదుకోవాలని ఎల్లూరు సర్పంచ్ నిమ్మల నరసింహ శనివారం ఒక ప్రకటనలో కోరారు. చెంచుగూడేల్లో అనేక సమస్యలతో చెంచులు సతమతమవుతున్నారని పేర్కొన్నారు. చెంచు పెంటల్లో మౌలిక సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులతో చెంచులు రోగాల బారిన పడుతున్నారని వెంటనే చెంచు పెంటల్లో వైద్య క్యాంపులను నిర్వహించాలని ఆయన కోరారు. చెంచుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చోరవ తీసుకొని చెంచులకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. చెంచులు రక్త హీనతతో ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డుపై సంత.. తీరని చింత

- ఇబ్బందుల్లో వ్యాపారులు, వినియోగ దారులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



పెద్దకొత్తపల్లిలో రోడ్డుపై నిర్వహిస్తున్న సంత

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లిలో ప్రతి మంగళవారం జరిగే సంతలో సరైన వసతుల్లేక అటు వ్యాపారులు, ఇటు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తైబజార్ ద్వారా సంతకు ఏటా లక్షల రూపాయల ఆదాయం వస్తున్నా వసతులు కల్పించడంలో అధికారులు, పాలకులు విఫలం చెందారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపైనే సంత నిర్వహించడం మూలంగా మండల కేంద్రం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంతరోజు రోడ్డుపై జనం చేరడంతో రాకపోకలకు ఆటంకాలు కల్గుతున్నాయి. సంతలో మౌలిక వసతుల్లేకపోవడం వల్ల ఇబ్బందులు తప్పడంలేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సంతలో వసతులు లేకపోవడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చే వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంత సమీపంలో తాగు నీరు, మరుగుదొడ్లు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు పటించుకోవడం లేదనే విమర్శలు వినబడుతున్నాయి. గ్రామ పంచాయతీ అధికారు లు స్పందించి సంతకు ప్రత్యేక స్థలం కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

నీటి సమస్యను తీర్చాలి



మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే సంతలో నల్లాలను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను తీర్చాలి. సంతకు వచ్చే వారికి సంతలో సరైన వసతులు లేకపోవడంతో అవస్థలకు గురివుతున్నారు.

- కృష్ణయ్య, పెద్దకారుపాముల

స్థలం ఏర్పాటు చేయాలి



సంతకు ప్రతేక స్థలం కేటాయించాలి. రోడ్డుపై సంత నిర్వహించడం మూలంగా రాకపోకలకు ఇబ్బంది కల్గుతోంది. అధికారులు. ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోని సంతకు ప్రత్యేక స్థలం కేటాయించాలి.

- యాదగిరి, పెద్దకొత్తపల్లి

ప్రజా సమస్యలపై అలుపెరని పోరాటం

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



సమావేశంలో మాట్లాడుతున్న వర్ధం పర్వతాలు

పెద్దకొత్తపల్లి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్‌పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. సీఎం కేసీఆర్ హామీలను అమలు చేయాలని, డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని డి మాండ్ చేశారు. రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, వారినిఆదుకోవాలని, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. సమావేశంలో మండల నాయకులు ఎం.దశరథం, రాజేష్, రాజశేఖర్, భాస్కర్, సాయిప్రసాద్, శేఖర్‌పాల్గొన్నారు.

20న టీ మాస్ సమావేశం

కొల్లాపూర్ రూరల్: తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్య వేదిక జిల్లా ఆవిర్భావ సదస్సును ఈ నెల 20న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.ఈశ్వర్ తెలిపారు. శనివారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహ ఆవరణలో టీ మాస్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత బడుగు, బలహీనవర్గాల ప్రజల ఆశలు నెరవేరడం లేదన్నారు. అందుకే బడుగుల గొంతుక అయి వారి సమస్యలపై పోరాటం చేసేందుకు టీ మాస్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గద్దర్, తమ్మినేని వీరభద్రం, కంచె ఐలయ్య, విమలక్క తదితరు హాజరవుతారని, దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు లక్ష్మయ్య, అశోక్, కిరణ్, చంద్రశేఖర్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



టీ మాస్ సభ పోస్టర్లను విడుదల చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

టీ మాస్ పోరం కరపత్రాలు విడుదల

పెంట్లవెల్లి:గ్రామ పంచాయతీ సమీపంలో సీఐటీయూ జిల్లా నాయకుడు కురుమయ్య ఆధ్వర్యంలో శనివారం టీ మాస్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 20న నాగర్‌కర్నూల్‌లో జరిగే టీ మాస్ సభకు ప్రజలు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలస్వామి, చిట్టెమ్మ, రామస్వామి, రాములు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	:9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్ స్కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రతి ఒక్కరికి ఉపాధి

- ఏపీవో లక్ష్మి



కోడేరు: మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పనులు కల్పిస్తున్నాం. జాబ్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకుంటే 15 రోజుల్లో పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఏపీవో లక్ష్మి శనివారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

మండలంలో ఎంత శాతం పనులు కల్పించారు..?

మండలంలో 4వేల కుటుంబాలకు పైగా ఉపాధి హామీ పనులు కల్పించాం. మూడు కోట్ల 8లక్షల 35వేల రూపాయలు ఉపాధి హామీ పనులకు ఖర్చు చేశాం. దరఖాస్తు చేసుకున్న వారికి పనులు కల్పిస్తాం.

మండలంలో ఎన్ని జాబ్ కార్డులు ఉన్నాయి..?

మండలంలో జాబ్‌కార్డులు 11,125 ఉన్నాయి. ఉపాధి హామీ గురించి తమ ఫీల్డ్ అస్టెంట్లతో అవగాహన కల్పించి మరి కొంతమంది పనిచేసేవిధంగా చూస్తున్నాం.

గ్రామాల్లో ఎన్ని మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేశారు..?

గ్రామాల్లో మొత్తం 3600 పైగా మరుగుదొడ్లను నిర్మించాం. మరుగుదొడ్లు నిర్మాణం చేసుకున్నవారికి బిల్లులు కూడా చెల్లించాం. కట్టుకోని వారికి అవగాహన కల్పించి వంద శాతం నిర్మాణం పూర్తి చేస్తాం.

హరితహారం పథకంలో భాగంగా ఎన్ని మొక్కలు నాటారు..?

హరిత హారంలో భాగంగా ఇప్పటి వరకు ఒక లక్షా, 36వేల, 704 మొక్కలు నాటాం. ప్రతి గ్రామంలో 40వేల మొక్కలను నాటేందుకు కృషి చేస్తున్నాం.

ప్రస్తుతం నర్సరీల్లో ఎన్ని మొక్కలు సిద్దంగా ఉన్నాయి...?

నర్సరీల్లో 4లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయి.

మాంసం ధరలు

మటన్ కిలో	:	రూ.440
చికెన్ స్కిన్ లెస్	:	రూ.180
స్కిన్ తో	:	రూ.160
నాటుకోడి కిలో	:	రూ.350

చేపల ధరలు

దూబొచ్చ కిలో	రూ.130
పొందుగ	రూ.350
బొచ్చ	రూ.300
కొర్రమట్టలు	రూ.400

సినిమా గైడ్



నవరంగ్	: లై
శ్రీనివాస	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: ఫిదా

కూరగాయల ధరలు



టమాట	-40	క్యారెట్	-40
వంకాయ	-30	క్యాప్సికం	-40
చిక్కుడు	-40	దొండకాయ	-30
పచ్చిమిర్చి	-70	దోసకాయ	-40
బెండ	-40	బెనిస్	-60
బీరకాయ	-40	బీట్‌రూట్	-40
కాకర	-30	ఆలుగడ్డ	-30
చోళకాయ	-30	కీరదోస	-30
క్యాబేజీ	-30	ఉల్లి	-15

మహిళల ఆత్మరక్షణే తైక్వాండో

- జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో రాణిస్తున్న మహిళలు
- తైక్వాండో ద్వారా విద్య, ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్
- అందరి మన్ననలు పొందుతున్న బ్లాక్ బెల్ట్ గ్రహిత రాజేశ్వరీ
- భర్త ప్రోత్సాహంతోనే శిక్షణ కేంద్రం ఏర్పాటు
- మహిళలకు ఆత్మస్థైర్యం కల్పించడమే లక్ష్యం: రాజేశ్వరీలత


తైక్వాండో భంగిమతో రాజేశ్వరీ

గద్వాలక్రైం: నేడు సమాజంలో మహిళలు, విద్యార్థినులపై అత్యాచారాలు, లైంగికవేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయి. గతంలో ఢిల్లీ నిర్భయపై జరిగిన అత్యాచారాలు మరువకముందే ఢిల్లీ, హైదరాబాద్‌తో పాటు పలు నగరాలతో మహిళలపై అత్యాచారాలు, ఆపై హత్యలు జరుగుతున్నాయి. అంతదాకా ఎందుకు నేడు దేశంలోనే కాక రాష్ట్రంలో ఎక్కడో ఒకచొట ప్రతిరోజు అత్యాచారాలు జరుగుతున్నాయి. వీటన్నింటికి కారణం మహిళలకు ఆత్మరక్షణ లేకపోవడమే. పోలీసులు విషయం తెలుసుకొని అక్కడికి వచ్చే లోపలే పుణ్యకాలం కాస్తా దాటి పోయి మహిళలు హత్యకావింపబడతారు. అందుకే మహిళల ఆత్మరక్షణకై తోడ్పడేది ఒక్క తైక్వాండో మాత్రమే.

● జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో రాణిస్తున్న మహిళలు

నేడు మహిళలు ఆత్మరక్షణ కోసం తైక్వాండో శిక్షణ పొందుతూ జిల్లా, రాష్ట్ర, దేశస్థాయిలో రాణిస్తున్నారు. అదే క్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాజ్యలక్ష్మి అనే మహిళ 2001 నుంచి గద్వాలకు చెందిన మాస్టర్ శ్రీహరి ద్వారా తైక్వాండో లో శిక్షణ పొంది ప్రస్తుతం తాను కూడా మరో కొందరికి శిక్షణ ఇస్తు అందరకి ఆదర్శంగా నిలుస్తున్నారు. మాస్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో తాను ఒక శిక్షణ ఇస్తూ తన లాంటి వారికి ఎంతో ఆదర్శంగా నిలువాలన్నదే తన లక్ష్యం అని బ్లాక్ బెల్డ్ గ్రహిత, రాజ్యలక్ష్మి తెలిపారు.

● తైక్వాండో ద్వారా విద్య, ఉద్యోగాలో 2 శాతం రిజర్వేషన్

తైక్వాండో ద్వారా కేవలం మహిళలకు ఆత్వరక్షణ మాత్రమే కాకుండా విద్యార్థులకు చదువులో కాకుండా ఉద్యోగాల్లో కూడా 2 శాతం రిజర్వేషన్ ఉంటుందని అందరికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అందుకే నేడు ఎక్కువ మంది చిన్నారులు, విద్యార్థినులు సైతం తన దగ్గర శిక్షణ పొందుతున్నారని రాజేశ్వరీ తెలిపారు. తాను విశ్వభారతి పాఠశాలలో పిఇటి ఉపాధ్యాయురాలిగా ఉంటూ ప్రతిరోజు ఉదయం చిన్నారులకు తైక్వాండో పై శిక్షణ ఇస్తున్నానన్నారు.

● అందిరి మన్ననలు పొందుతున్న బ్లాక్ బెల్ట్ గ్రహిత రాజేశ్వరీ

గద్వాలకు చెందిన రాజేశ్వరీ తైక్వాండోలో శిక్షణ పొంది బ్లాక్‌బెల్ట్ సాధించడంతో పాటు పలు ప్రదర్శనలో నైపుణ్యం ప్రదర్శించి అందరి మన్ననలు పొందింది. ముఖ్యంగా ఎమ్మెల్యే డీకేఅరుణ, అప్పటి మున్సిపల్ చైర్మన్ అక్కలరమాదేవి తో పాటు పలువురి మన్ననలు పొందింది. తన ప్రతిభతో ప్రత్యర్థులను చిత్తుచేస్తు అందిరిని ఆశ్చర్యానికి గురి చేసింది. తైక్వాండోపై మక్కువతో తాను బీపీఈడీ పూర్తి చేసి పీఈటీగా చేస్తూ ఎంతోమందికి తైక్వాండోపై శిక్షణ ఇస్తున్నట్లు రాజేశ్వరీతెలిపారు.

● భర్త ప్రోత్సాహంతోనే శిక్షణ కేంద్రం ఏర్పాటు

తను తైక్వాండో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి తన భర్త చంద్రకాంత్ ప్రోత్సాహం కారణమని తైక్వాండో శిక్షకురాలు, బ్లాక్ బెల్ట్ గ్రహిత రాజేశ్వరీ తెలిపారు. తనకు తైక్వాండో పై ఇష్టాన్ని గ్రహించి శిక్షణ పొందేలా చేశాడు. అలాగే తాను తైక్వాండోలో ప్రావీణ్యం పొందిన తర్వాత ఇతరులకు శిక్షణ ఇచ్చేలా చేయడానికి తన భర్త ప్రొత్సాహమే కారణమన్నారు. తన ద్వారా తనలాంటి మరి కొందరు తనలా తయారుకావడమే ఆయనకు ముఖ్యమన్నారు.

● మహిళలకు ఆత్మస్థైర్యం కల్పిండమే లక్ష్యం : రాజేశ్వరి. బ్లాక్ బెల్ట్ గ్రహిత

మహిళలకు, విద్యార్థిలకు ఆత్మరక్షణ కలుగజేయడమే లక్ష్యమని రాజేశ్వరీ ఆంధ్రజ్యోతితో అన్నారు. అంతేకాక తనలాగ ప్రతి ఒక్కరికి ఆత్మస్థైర్యం రావాలంటే తైక్వాండో ఒక్కటే మార్గమని అందుకే ప్రతి ఒక్కరు తైక్వాండోపై అవగాహన కలిగిఉండాలని, ఆ అవగాహన కల్పిస్తూ తైక్వాండో పై శిక్షణ ఇవ్వడమే తన లక్ష్యమని రాజేశ్వరీ తెలిపారు.


ఘనంగా ఎర్రసత్యం వర్ధంతి

గద్వాలఅర్బన్: జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యం 23వ వర్ధం టతిని తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కృష్ణవేణి చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గద్వాల తాలుకా ముదిరాజ్ సంఘం కన్వీనర్ టిజి రాజు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలను ఆదుకుని వారికి అండగా నిలబడి ఆత్మవిశ్వాసమును కలిగించి అన్ని వర్గాలకు అండగా ఉండి ఆదుకున్న వ్యక్తి ఎర్రసత్యం అని అన్నారు. ఇటువంటి మహోన్నతమైన వ్యక్తి పాలమూరు జిల్లాకే గర్వకారణమన్నారు. వెంకట్రాములు, ధరూర్ సత్యన్న, రఘు, వంట భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు ముస్తాబు


- స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ నాయకుల విగ్రహాలకు రంగులకల


పట్టణంలో రాజీవ్‌మార్గ్‌లో జాతీయ నాయకుల విగ్రహాలు


సర్దార్ వల్లభాయ్‌పటేల్


మౌలానా అబుల్‌కలాంఆజాద్

(ఆంధ్రజ్యోతి,గద్వాల): గద్వాల రాజీవ్‌మార్గ్‌లో ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలకు రంగులు వేశారు. గద్వాల మున్సిపాలిటీ రూ.90వేలు ఖర్చు చేసి దశాబ్దకాలం అనంతరం విగ్రహాలకు ప్రస్తుత చైర్‌పర్సన్ కృష్ణవేణి పంద్రాగస్టు సందర్భంగా జాతీయ నాయకుల విగ్రహాలను స్మరించుకునే రీతిలో రంగులు వేయించారు. రాజీవ్‌మార్గ్‌లో 1994లో అప్పటి మంత్రి డీకే సమరసింహారెడ్డి ప్రత్యేకంగా 16 మంది జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయించారు. ఈ విగ్రహాలను 1994 ఫిబ్రవరి 20న ప్రారంభించారు. చాలా కాలంగా నిరాధరణకు గురౌతున్న జాతీయ నాయకుల విగ్రహాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రత్యేక శ్రద్ధతో రంగులు వేయించడంతో జాతీయ నాయకుల విగ్రహాలకు శోభ సంతరించుకుంది. అల్లూరిసీతరామరాజు, లాల్‌బహదూర్‌శాస్త్రీ, సర్ధార్ వల్లభాయ్‌పటేల్, స్వామి వివేకానంద, సరోజినినాయుడు, గోపాలకృష్ణగోఖలే, నెహ్రూ, ఇందిరాగాంధీ, బాబురాజేంద్రప్రసాద్‌తో పాటు మరికొంత మంది విగ్రహాలను ఏర్పాటు చేశారు.


రామకృష్ణ పరమహంస


సుభాష్ చంద్రబోస్

పోరాటాలే ఆశయాల సాధనకు మార్గం

- ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు
- ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

గద్వాలటౌన్: త్యాగధనుల ఆశయాల సాధనకు నిరంతర పోరాటమే మార్గమని ఆ దిశగా విద్యార్థులు సరైన కార్యచరణతో ముందడుగు వేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బి.ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని కార్యాలయంలో ఎఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల, మత, వర్గవిబేధాలకు అతీతంగా విద్యారంగ సమస్యల పరిష్కా రం కోసం పాటుపడుతున్న ఏఐఎస్ఎఫ్ అశ్లీల, మద్యం, విలాసాల వంటి వ్యసనాలకు యువత బానిసలు కాకుండా సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జెండాను జిల్లా మాజీ కార్యదర్శి గంటప రమేష్‌బాబు ఆవిష్కరించగా, జిల్లా నాయకులు ఉప్పేరుకృష్ణ, శ్రీను, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.


జెండాఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న ఆంజనేయులు

'విద్యారంగ ప్రైవేటీకరణను తీవ్రంగా ప్రతిఘటిద్దాం'

గద్వాలటౌన్: కార్పోరేట్ విద్యా వ్యవస్థ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వివరిస్తు విద్యారంగ ప్రైవేటీకరణ ప్రయత్నాలను తీవ్రంగా ప్రతి ఘటించేందుకు ఉపాధ్యాయులు నడుం బిగించాలని యూటీఎఫ్ సీనియర్ నాయకుడు రామన్ గౌడు పిలుపునిచ్చారు. స్టేట్‌టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో ఆయన ఎస్‌టిఎఫ్ఐ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వాలు అనుసరించే విద్యా వ్యతిరేక విధానాలతో వ్యతిరేకించడంతో పాటు అభ్యుదయ భావాల వ్యాప్తి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏర్పాటైన ఎస్‌టీఎఫ్ ఆశయాల సాధన కోసం ఉపాధ్యాయులు నిరంతరం పాటు పడాలని సూచించారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.తిమ్మప్ప మాట్లాడుతూ దేశంలోని 17 రాష్ట్రాల్లో 10లక్షలకు పైగా ఉపాధ్యాయులు సభ్యులుగా ఉన్న ఏకైక సంఘం ఎస్‌టీఎఫ్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.గోపాల్, స్వామిరెడ్డి, చక్రధర్, రాఘవులు, రవి, సుదర్శన్, రాజేష్, నాగరాజు, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.


జెండా ఎగురవేస్తున్న రామన్ గౌడు

ఆదివారం ప్రత్యేకం
SUNDAY SPECIAL

అంకాలమ్మ కోట వేళ్లే దారిలో సీమల తిప్ప ప్రదేశం



చల్లని తల్లి అంకాలమ్మ

- నల్లమలకు రక్షణగా అమ్మావారిని పూజిస్తారు
- ఇష్టకార్య సిద్ధిగా ప్రసిద్ధి
- అమ్మవారి చల్లని చూపుతో కోరిన కోరికలు నేరవేరుతాయి
- ఇప్పటికి చెంచు మహిళనే అంకాలమ్మ పూజారి

కొల్లాపూర్ రూరల్: నల్లమలలో అటవీ ప్రాంతంలో వెలసిన అంకాలమ్మ అమ్మవారు చల్లని తల్లిగా విరాజిల్లుతోంది. నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన అమ్మవారు శక్తి స్వరూపురాలు అమ్మవారిని దర్శించుకొని ఎలాంటి కార్యం మొదలు పెట్టినా విజయం తప్పక వరిస్తుందని భక్తుల విశ్వాసం. ఆమె ఉగ్ర రూపం దాల్చిందంటే కీడు జరుగుతుందని భక్తుల నమ్మకం. భక్తుల పాలిట కొంగు బంగారం.

మహిమాన్వితురాలు..

మహిమాన్వితురాలు అంకాలమ్మ అమ్మవారు. అంకాలమ్మ కోటకు చారిత్రక ఆధారాలతో పాటు పురాణ కథనాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. పూర్వం దుర్గం అనే గ్రామంలో రైతుల పొలాల్లో రోజు ఓ మహిళ కూలి పనిచేస్తూ సాయంత్రం కూలి ఆశించకుండా వెళ్లిపోయేది. ఆమె గురించి ఆరా తీసేందుకు ఒక రోజు సాయంత్రం ఆమహిళ వెళ్లిన తర్వాత అటు వైపే రైతులు కూడా వెళ్లారు. గట్టుపై మహిళ శక్తి స్వరూపురాలు అయి ఉండగా అమెను చూసిన రైతులు ఆశ్చర్య పోయారు. అమ్మవారితో కూలి చేయించుకున్నామా అంటూ మదన పడ్డారు. అమ్మవారు రైతులతో మాట్లాడుతూ పొలాల్లో సిరులు పండేందుకు పనిచేశాను అన్నారు. ఇక్కడే కొలువుదీరి భక్తుల కోర్కెలు తీర్చుతానని అంకాలమ్మ అమ్మవారు పేర్కొన్నట్లు నానుడి. అమ్మవారికి తూర్పు వీరన్నస్వామి, పడమర దిక్కున బైరీ వీరన్న స్వామి, కోట మైసమ్మలు కొలువుదీరారు.

శిథిలావ్యవస్థకు చేరుతున్న కోట

ఎంతో చరిత్ర కలిగిన అంకాలమ్మ అమ్మవారి ఆలయం, కోట నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. నాడు శత్రువుకు కుడా అంతు చిక్కకుండా రహస్యంగా ఉన్న కోట నేడు దుండగుల చేతిలో ధ్వంసమవుతూ శిథిలావస్థకు చేరుకుంది. ఆలయంలోని విగ్రహాలను ధ్వంసం చేస్తూ గుప్త నిధుల వేట కొనసాగుతోంది. ప్రభుత్వం అంకాలమ్మ కోటపై దృష్టి సారిస్తే మంచి పర్యాటక కేంద్రంగా విరాజిల్లేందుకు అవకాశం ఉంది.

అద్భుతమైన అంకాలమ్మ కోట

క్రీ.శ 16వ శతాబ్దంలో చాళిక్యులు అత్యంత దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఎంచుకొని కోటను నిర్మించారు. 600 అడుగుల ఎత్తులో ఉండే సైనిక స్థావరానికి చేరుకోవాలంటే చాలా కష్టసాధ్యమైన పని. కోట చుట్టూ ఎత్తైన గోడలు నిర్మించి కందకాలను తవ్వించారు. సైనిక స్థావరంతో పాటు రాజులు వేటకు వచ్చినప్పుడు ఇక్కడ సేద తీరండంతో పాటు ఇక్కడి అమ్మావారిని దర్శించుకొని కార్యం మొదలు పెట్టేవారట. అంకాలమ్మ కోట అందాలు కుడా చాలా అద్భుతంగా ఉంటాయి.

మహిమ కలిగిన కేత్రం

నల్లమల అటవీ ప్రాంతంలో వెలసీన అంకాలమ్మ క్షేత్రం మహిమ కలిగిన ప్రాంతమని భక్తులు నమ్ముతారు. తీర ప్రాంతం వెంట ఉన్న చెంచులకు ఆరాధ్య దైవం అంకాలమ్మ. అమ్మవారికి పూజలు చేసే అర్చకులు నేటికీ చెంచు మహిళలే. అటవీ ప్రాంతంలోని యేటిలో చేపలు పట్టేటప్పుడు అమ్మవారిని మనస్సులో తలచుకొని పనులను మొదలు పెడుతారు. చెంచులే కాక కృష్ణా నదితీర ప్రాంతాల ప్రజలు కుడా అమ్మవారిని దర్శించుకుంటారు. ప్రతి మంగళ, శుక్రవారం అంకాలమ్మ కోట వద్ద భక్తులు మొక్కులు చెల్లిస్తుంటారు. అమ్మవారి వద్ద జంతు బలులు జరిగినా ఇష్టపూర్వకంగా కుడుములను, బెల్లం అన్నంను నైవేధ్యంగా సమర్పిస్తారు. అమ్మావారి వద్ద కోరిన కోరికలు నేరవేరిన వెంటనే అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడంలో భక్తులు ఆలస్యం చేయరు. నిర్లక్ష్యం వహిస్తే అమ్మవారి ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని భక్తుల విశ్వాసం.

అంకాలమ్మ కోటకు వెళ్లే దారిలో ప్రకృతి సుందరమైన అందాలు



ఇక్కడ ఉన్న కోనేరు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎత్తైన ప్రాం తంలో కోనేరు ఉన్నా నీటి ఊట తగ్గదు. కోనేరులో నంది విగ్రహం ఉంటుంది. ఆలయ సమీపంలో అంజనేయ స్వామి కుడా కోలువు దీరాడు. అంకాలమ్మ కోటకు వెళ్లాంటే కాలికి పని చేప్పవల్సిందే రోడ్డు మార్గం లేకపోవడంతో చాల జాగ్రత్తగా వెళ్లవాల్సి ఉంటుంది.



పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి



అంకాలమ్మ కోట పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి. ప్రతి మంగళ, శుక్రవారాల్లో అంకాలమ్మకు ప్రత్యేక పూజలు జరుగుతుంటాయి. ప్రకృతి సోయగాలతో పాటు కృష్ణా తీర అందాల మధ్య ఉన్న అమరగిరి అందాలను వీక్షిస్తూ అంకాలమ్మకు చేరుకోవచ్చు. బోటు ప్రయాణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. అంకాలమ్మ కోటకు వెళ్లేందుకు మెట్ల నిర్మాణం చేసీ అంకాలమ్మ కోట చరిత్రను మరింత వెలుగులోకి వచ్చే విధంగా కృషి చేయాలి.

- నిమ్మల నరసింహ, సర్పంచ్

సుందరం.. కృష్ణా నదీ తీర ప్రాంతం



కొల్లాపూర్ కృష్ణానదీ తీర ప్రాంతం చాల సుందరంగా ఉంటుంది. కొల్లాపూర్ తీర ప్రాంతం వెంట చాల పర్యాటక కేంద్రాలు ఉన్నాయి. అంకాల మ్మ కోటకు బోటు ప్రాయాణం చాల ఆహ్లాదకరంగా ఉంటుంది. స్వరాష్ట్రంలో కొల్లాపూర్ ముఖ్యంగా పర్యాటకంగా అభివృద్ధి చెందుతోంది.


- సురేందర్ రావు
కొల్లాపూర్

పెట్రోల్ పోస్తున్న ఖైదీ



- పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న జీవిత ఖైదీలు
- క్షణికావేశంలో తప్పు చేశాం
- జైలు జీవితం పాఠాలు నేర్పింది
- శిక్ష కన్నా కుటుంబానికి దూరమయ్యామన్న బాధే నరకం
- అవకాశం ఇస్తే మారిన మనుషుల్లా బతుకుతాం
- సంస్కరణల పేరిట ఖైదీలకు ఉపాధి అవకాశాలు

పెట్రోల్‌బంక్



చీకటి నుంచి వెలుగుల్లోకి

మహబూబ్‌నగర్: తెలిసి ఎవరూ తప్పులు చేయరు. కుటుంబాలకు దూరంగా జైలు జీవితం అనుభవించాలనీ కోరుకోరు. పరిస్థితుల ప్రభావం, ఆవేశంలో తీసుకున్న నిర్ణయాలు మనిషిని నేరస్థుడిని చేస్తాయి. నేరం చేసిన వారు తప్పు తెలుసుకుని మారిన మనషుల్లా బతికితే సమాజం హర్షిస్తుంది. హత్య కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఎందరో చేసిన తప్పు తెలుసుకుని పశ్చాతాపపడుతుంటారు. అందుకే జైళ్ల శాఖ తీసుకొచ్చిన సంస్కరణల్లో భాగంగా శిక్ష పొందుతున్న ఖైదీలు, శిక్ష అనుభవించి విడుదలైన ఖైదీలలో మార్పు కోసం ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్న పాలమూరుకు చెందిన పలువురు జీవిత ఖైదీలు చీకటి తెరల నుంచి బయట ప్రపంచంలోకి వచ్చి, పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్నారు. ఏడాదిగా అక్కడ పనిచేస్తూ, మారిన మనుషుల్లా బతుకుతున్నారు. వివిధ నేరాల కింద జీవిత ఖైదు పడి, చెర్లపల్లి జైలులో శిక్ష అనుభవిస్తున్న 11 మంది ఖైదీలు, శిక్ష అనుభవించి విడుదలైన మరో నలుగురు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జైళ్లశాఖ ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్నారు. ఈ 15 మంది 3 షిఫ్టులలో (రోజూ 8 గంటలు) విధులు నిర్వర్తిస్తున్నారు. డ్యూటీ టైమ్‌లో పెట్రోల్ బంక్‌లో పనిచేస్తూ, ఆ తరువాత జిల్లా జైలుకు వెళతారు. అక్కడే భోజనం చేస్తారు. వీరంతా 6 నుంచి 10 ఏళ్ల శిక్షను అనుభవిస్తున్నారు. చెర్లపల్లిలో జైలు జీవితం అనుభవిస్తున్న వారి సత్ప్రవర్తన, కుటుంబ సభ్యులు తరచు వారి కోసం వచ్చి పోవడం, కుటంబంతో ఉన్న అనుబంధం వల్ల బయటకు వచ్చినా నేరం చేయరన్న నమ్మకంతో ఎంపిక చేసిన కొందరిని పెట్రోల్ బంక్‌లలో నియమిస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న వారిలో మురళి అనే డెకాయిట్ కూడా ఉన్నాడు. తరచూ దారి దోపిడీలు చేసి జైలుకు రావడం ఇతని అలవాటు. శిక్ష పూర్తి చేసుకుని విడుదలైన అనంతరం ఏడాది కాలంగా పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్నాడు. మళ్లీ నేరాల జోలికి వెళ్లకుండా బంక్‌లో క్రమశిక్షణతో పనిచేస్తున్నాడు. శిక్ష అనుభవించి విడుదలైన ఖైదీలకు నెలకు రూ.9 వేలు, శిక్ష పొందుతున్న వారికి రూ.3 వేలు నెలకు చెల్లిస్తున్నారు.

బాహ్య ప్రపంచంలోకి

నాలుగు గోడల మధ్య గడపాల్సిన వీరిని జనంలోకి తీసుకొచ్చి, ఉపాధి కల్పించడం వల్ల ఆ ఖైదీల్లో స్పష్టమైన మార్పు వస్తోంది. చేసిన తప్పుకు శిక్ష కాలంలోనే మారేందుకు జైళ్లశాఖ ఉపాధి కల్పిస్తుండడం, జన జీవన స్రవంతిలోకి తేవడం, కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తుండడంతో ఖైదీలలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తాము మారడమే కాకుండా తమలా క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకుని జైలు పాలు కావద్దని సూచిస్తున్నారు. సత్ప్రవర్తన ఖైదీల విడుదలకు ప్రభుత్వం జీఓ ఇస్తే మారిన మనుషుల్లా మనుషుల మధ్య బతకాలని కోరుకుంటున్నారు.

అత్యాచారం కేసు మోపారు



- నిరంజన్, తెల్కపల్లి : లారీ డ్రైవర్‌గా పనిచేసే నాపై కొందరు అత్యాచారం కేసును అక్రమంగా మోపి, జైలుకు పంపించారు. 2008లో కేసు నమోదు కాగా, 10 ఏళ్ల జైలు శిక్ష పడింది. జైలు జీవితం నరకంలా ఉంది. అందరికి దూరంగా నాలుగు గోడల మధ్య మగ్గిపోవాల్సి వస్తుంది.

పిల్లల జీవితం నాశనమైంది



- తిరుపతయ్య, అమ్రాబాద్: 2002లో భార్య కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని చనిపోయింది. అప్పటి మాకు తొమ్మిదేళ్ల కొడుకు, ఎనిమిదేళ్ల కూతురు ఉన్నారు. నేను జైలుకు వెళ్లడంతో వారి చదువులు ఆగిపోయాయి. వారి జీవితం నాశనమైంది. ఎన్నో బాధలు అనుభవించారు. ఆ బాధలు వినేకన్నా చనిపోయినా బాగుండేదనిపిస్తుంది. బాధపడని రోజంటూ లేదు. జైలుశాఖ పుణ్యమా అని జైలు నుంచి బయటకు వచ్చి బతుకుతున్నాం.

శిక్ష ముగిశాక కొత్త జీవితం గడుపుతా



- శంకర్, కొత్తూర్ : పెళ్లైన ఏడాదికే భార్యతో గొడవ జరిగింది. ఆమెను కొట్టడంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. నాపై కేసు పెట్టి జైలుకు పంపారు. 2008లో కేసు కాగా, 2009లో జీవితఖైదు విధించారు. చేసిన తప్పుకు రోజూ శిక్ష అనుభవిస్తున్నా. తప్పు సరిదిద్దుకునే అవకాశం లేకుండా పోయింది. జైలు నుంచి విడుదలైతే మారిన మనిషిలా కొత్త జీవితం గడుపుతా. మళ్లీ తప్పులు చేయకుండా బాధ్యతగా జీవిస్తా.

తప్పు తెలుసుకున్నా



- సత్యనారాయణ, అచ్చంపేట : కుటుంబ కలహాల వల్ల విడాకులు ఇచ్చిన అనంతరం భార్య చనిపోయింది. అయినా నేనే కొట్టి చంపానని కేసు పెట్టారు. 2011లో జీవిత ఖైదు పడింది. తాపి మేస్త్రీ పని చేసి జీవనం గడిపే తాను జైలుకు వస్తానని అనుకోలేదు. తప్పు తెలుసుకున్నా. జైలు జీవితంతో మాలో మార్పు వచ్చింది.

కృష్ణా జలాల్లో సింహభాగం కేటాయించాలి

కృష్ణానదీ జలాల్లో సహజమైన హక్కు కోసం పాలమూరు ప్రాంతంలో చర్చ మొదలైంది. కృష్ణా పరివాహక ప్రాంతమైనప్పటికీ జలాల కేటాయింపులు, వినియోగంలో పాలమూరుకు దక్కాల్సిన వాటా దక్కలేదనే అసంతృప్తి వెల్లడవుతోంది. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తెలంగాణకు చేసే కేటాయింపుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకే ప్రాధాన్యం ఇవ్వాలనే వాదన బలపడుతోంది. కృష్ణా జలాలే ఆధారమైన జిల్లాకు గత ప్రభుత్వాల హయాంలో వినియోగం జరగలేదని, దీంతో సమైక్య రాష్ట్రంలో పాలమూరు జిల్లా కరువు, వలసలకు కేంద్రంగా మారి వెనుకబడిన ప్రాంతంగా మిగిలిందని ఆవేదన వ్యక్తమౌతోంది. ఈ వెనుకబాటును పోగొట్టేందుకే స్వరాష్ట్ర ఉద్యమంలో పాలమూరు జిల్లా యావత్తు కృష్ణా జలాల ఆధారిత ప్రాజెక్టులను కూడా అంశంగా చేసి, పోరులో పాల్గొన్నారనే అభిప్రాయాన్ని పాలమూరు అధ్యయన వేదిక, జిల్లా జేఏసీ తదితర ప్రజా సంఘాలు పేర్కొంటున్నాయి.

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి: ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు కృష్ణా జలాల్లో దక్కాల్సిన సహజ వాటాను స్వరాష్ట్రంలోనైనా సాధించేందుకు జిల్లాలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యమ సంఘాలు కలిసిరావాలనే ఆకాంక్ష బలపడుతోంది. ప్రధానంగా త్వరలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కృష్ణా జలాల కేటాయింపుల విషయంలో బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ నుంచి స్పష్టత రానుంది. ఈ నేపథ్యంలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు తగిన వాటా దక్కేలా ప్రభుత్వం ఒత్తిడి తెచ్చేలా కార్యాచరణ అమలు చేసే లక్ష్యంతో పాలమూరు అధ్యయన వేదిక, జేఏసీ లాంటి ప్రజా సంఘాలు ముందుకు వస్తున్నాయి.

జనాభా, భూమి, వర్షపాత రహిత ప్రాంతాల ఆధారంగా కేటాయింపులుండాలి

కృష్ణా నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి వచ్చే నీటి వాటాలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి ప్రాంతాలకే అధిక భాగం కేటాయించాలనే డిమాండ్ రోజురోజుకు బలపడు తోంది. వంద శాతం కృష్ణా పరివాహక ప్రాంతాల అయినప్పటికీ అదే స్థాయిలో ఇక్కడ నీటి వినియోగం జరగలేదనే ఆవేదన వెల్లడవుతోంది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంత మేధావులు, అధ్యయన కారులు జలాల కేటాయింపుల్లో ఈ ప్రాంతాలకు ప్రాధాన్యమివ్వాలని కోరుతున్నారు. ప్రాజెక్టుల వారీగా కాకుండా జనాభా, పేదరికం, వర్షపాతం, భూమిని ఆధారంగా చేసుకొని నీటి పంపకాలు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కృష్ణా జలాల ఆధారంగా నల్లగొండ జిల్లాలో దాదాపు సగభాగం ఇప్పటికే నాగార్జునసాగర్, ఏఎమ్మార్పీల ద్వారా సాగునీరు, తాగునీరు అందుతోందని చెబుతున్నారు. గోదావరి జలాలతో తుంగతుర్తి, సూర్యాపేటలకు నీరందిస్తామని తాజాగా రాష్ట్ర ప్రభుత్వమే చెబుతుందని, ఈ పరిస్థితుల్లో మహబూబ్‌నగర్-రంగారెడ్డి జిల్లాలకు దక్కాల్సిన కృష్ణా జలాలను డిండి ద్వారా తిరిగి నల్లగొండకే తీసుకెళ్లడం సరికాదనే వాదన వినిపిస్తున్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలోని ప్రతి ఎకరాకూ కృష్ణా జలాలతో సాగు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు ప్రభుత్వం వాటాలను కేటాయించాలనే డిమాండ్‌ని బలపరుస్తున్నారు. ఈ విషయమై ఈ రెండు ప్రాంతాల్లోని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, మేధావులు, అధ్యయనకారులు కలిసిరావాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పాలమూరు-రంగారెడ్డిని రెండు భాగాలుగా చేపట్టాలనే సూచన

మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని దాదాపు 10 లక్షల ఎకరాలకు సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కూడా రెండు భాగాలుగా చేపట్టాలనే డిమాండ్ ఇటీవల ఊపందుకుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో రిటైర్డ్ ఇంజనీర్లు ప్రతిపాదించిన జూరాల ఆధారిత పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డిజైన్ ను మార్చి, తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం ఆధారిత ఎత్తిపోతల పథకంగా చేసిన విషయం తెలిసిందే. ఈ డిజైన్ మార్చినప్పటి నుంచే మహబూబ్‌నగర్‌లో ప్రతిపక్ష, ప్రజా సంఘాల నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వం రూపొందించిన డిజైన్ మార్చాల్సిన అవసరం లేకుండా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా చేపట్టాలనే డిమాండ్ జిల్లాలో ఊపందుకుంటోంది. ఒకవైపు ప్రభుత్వం చేపట్టిన శ్రీశైలం ఆధారిత ఎత్తిపోతల పథకాన్ని కొనసాగిస్తూనే... జూరాల బ్యాక్ వాటర్ ఆధారంగా కూడా ఇంకో నీటిని సేకరించి మరో దశ ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్ వస్తోంది. జూరాల బ్యాక్‌వాటర్ ఆధారిత పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపో తల పథకానికి ఉమ్మడి రాష్ట్రంలోనే అనుమతులున్నాయని, దీని కి కొత్తగా అనుమతులు పొం దాల్సిన అవసరం లేదని చెబు తున్నారు. దీంతో పాటు కొడం గల్, నారాయణపేట, మక్తల్ నియోజక వర్గాలకు సాగునీరం దించే మరో ఎత్తిపోతల పథకానికి కూడా ఉమ్మడి రాష్ట్రంలోనే అనుమతులున్నా యని, దీన్ని కూడా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పక్కనబెట్టారనే విమర్శలు వస్తున్నాయి.



14న విస్తృత రౌండ్‌టేబుల్ సమావేశం

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పూర్తి, కృష్ణా జలాల కేటాయింపుల్లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు న్యాయమైన వాటా దక్కాలనే అంశాలతో పాలమూరు అధ్యయన వేదిక, తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14న విస్తృత రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్ లో జరిగే ఈ సమావేశానికి ప్రొఫెసర్ హరగోపాల్ అధ్యక్షత వహిస్తారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన, ప్రస్తుతం జిల్లాల వారీగా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతిపక్ష లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, డీసీసీబీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీల నియోజకవర్గాల బాధ్యులు పాల్గొనాలని కోరారు. విస్తృత రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా పై అంశాలపై చర్చించి అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు.

నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే


కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్

నారాయణపేట: మన రోజువారి పనుల్లో చేతుల పాత్ర ఎంతో కీలకం. ఐతే కొందరు పుట్టుకతోనే చేతిరాతలో దిట్టాలుగా రాణిస్తుండగా మరి కొందరు ప్రమాదాల్లో చిక్కుకొని కుడిచేతు పనిచేయక ఎడమ చేతితోనే అన్నింట్లో రాణిస్తున్నారు. నేడు లెఫ్ట్ హ్యాండ్ డేను పురస్కరించుకొని ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం. చేతుల పాత్రలో కుడిచేతినే మంగళ ప్రదంగా కొందరు భావిస్తుంటారు. ప్రధానంగా డబ్బు, బంగారం, మొదలగు ముఖ్యమైన వ స్తువులను ఇతరులకు ఇచ్చేటప్పుడు పొరపాటున ఎడమ చేతిని ఉపయోగించినా పెద్దలు మందలించడం చూస్తుంటాం. రాత విషయానికి వస్తే అక్షరాభ్యాసం నాడే గురువులు చిన్నారికి కుడిచేతిని పట్టుకొని అక్షరాలు దిద్దిస్తుంటారు. ఇలాంటి ప్రత్యేకత కుడిచేతికి ఉన్నప్పటికి ఇటీవల ఎడమ చేతివాటం వాళ్లకు ప్రత్యేకత వచ్చింది. కొంతమంది ఐతే కుడిచేతి వారికంటే అందమైన గుండ్రటి అక్షరాలతో చేతిరాతతో ఆకట్టుకుంటున్నారు. ఎడమచేతి వాడకం దారులు ఎందరో ప్రముఖులు ఉన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ , క్రికెట్ ప్లేయర్లు గంగూలి, మాజీ గవర్నర్ రంగ రాజన్ తదితరులు ఎందరో ఎడమ చేతి వాటం కల్గినవారు ఉన్నారు.

1990లో యూకేలో క్లబ్ ఏర్పాటు..

ఎడమ చేతి వాటస్తుల క్లబ్ ప్రత్యేకంగా ఏర్పాటుచేసి వీరు తయారు చేయాల్సిన వస్తువుల గురించి అవగాహన కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా గల సభ్యులతో బలోపేత మైంది. ఎడమ చేతి వాటస్తులకు సంబంధించి అన్నీ రకాలుగా సలహాలు ఇచ్చే కేంద్రాలు ఏర్పాటయ్యాయి. మొదటి సారిగా 1992 ఆగస్టు, 13న లెఫ్ట్ హ్యాండర్స్ క్లబ్ అంతర్జాతీయ లెఫ్ట్ హ్యాండర్స్ డేను జరుపు కోవడం ఆరంభించింది. ఏటేటా ఎడమ చేతి వాటస్తుల వార్షికోత్సవాలను జరుపుకుంటూ ఈ ఎడమ చేతి వాటంకు గల ప్రయోజనాలు, లోపాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలనే సదుద్దేశ్యంతోనే ప్రపంచ వ్యాప్తంగా జాతీయ దినోత్సవంగా జరుపు కుంటున్నారు. మహారాష్ట్రాలోని పూణాలో వామ హస్తీయుల సంఘం ఉంది. ఈ సంఘం అంచనాల ప్రకారం ప్రపంచలో పది శాతం మంది ఎడమ చేతివాటం ఉన్నట్లు గుర్తించింది. ఎంతో మంది ఎడమ చేతి వారు ఉద్యోగాల్లో కూడా రాణిస్తున్నారు. ఎడమ చేతితో వేగంగా రాయడంతో పాటు అక్షరాలు గుండ్రంగా ఉండడం ఏ పనులు చేసినా పెద్ద తేడా ఉండదని అంటున్నారు.

పుట్టుకతోనే ఎడమ చేతి రాత..



పుట్టుకతోనే ఎడమ చేతితో రాయడం అలవాటుగా మారింది. నేను నా చిన్నతనం నుంచి ఎడమ చేతి తోనే రాస్తున్నాను. 1987లో ఆర్టీసీ సంస్థలో ఉద్యోగం వచ్చింది. మాది అడ్డాకుల మండలం పొన్నాల స్వగ్రామం. ఉద్యోగ రిత్యా గత రెండేళ్లుగా పేట ఆర్టీసీ డీపోలో ఏడీసీ కంట్రోలర్‌గా విధులు నిర్వహిస్తున్నా.

- మహ్మద్ పాషా, ఏడీసీ కంట్రోలర్, నారాయణపేట, ఆర్టీసీ డీపో


5వ తరగతి నుంచే ..



నేను ఐదో తరగతి నుంచి ఎడమ చేతితో రాయడానికి శ్రీకారం చుట్టా. అంతకు ముందు కుడి చేతితోనే రాసేవాడ్ని. పట్టణంలో పీర్ల పండుగ సందర్భంగా ఉట్కూర్ మస్జీద్ దగ్గర ప్రమాద వశాత్తు తోపులాటలో గుంతలో పడడంతో కుడిచే యి ఫ్యాక్చర్ అయి పని చేయక పోవడంతో ఎడమ చేతి వినియోగంతో రాణిస్తున్నా. ప్రస్తుతం వ్యాపారంలో రాణిస్తున్నా.

- బత్తుల సంతోష్, చిరు వ్యాపారి, నారాయణపేట


ఎడమే బాగుంది..



జిల్లా కేంద్రంలోని డిల్లీ ఒలంపియాడ్ స్కూల్ లో 4వ తరగతి చదువుతున్న డి. సంజయ్ కుమార్ ఎడమచే తితోనే అందంగా రాస్తున్నాడు. ఆ విద్యార్థి మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఎందుకో ఏమో తెలియదు ఎడమ చేతితో రాయటం అలవాటు అయిందని చెబుతున్నాడు. కుడిచేయితో రాయటానికి ప్రయత్నించినప్పటికీ ఎడమ చేతితో రాయటమే బాగుందని చెబుతున్నాడు.

- డి.సంజయ్‌కుమార్, 4వ తరగతి, డిల్లీ ఒలంపియాడ్ స్కూల్, పాలమూరు


అందరిలాగే మర్కులు సాధించా..



కుడి చేతితో రాసే వారికంటే ఎడమ చేతితో రాసినకూడా రాతలో ఎలాంటి మార్పులు లేదు. అందుకే కుడిచేతితో రాసినా, ఎడమ చేతితో రాసి నా ఓడిపోలేదు.చిన్న నాటి నుంచి ఎడమ చేతితో రాయడం అలవాటుగా మారింది. మా స్నేహితు లు కుడిచేతితో రాయడాన్ని చూసి నేను ప్రయ త్నించినా అక్షరాలు రాయడానికి తడబడాల్సి వచ్చింది. ఇటీవల ఇంటర్‌లో మొదటిసంవత్సరం ఎంపీసీలో అందరి లాగే 440 మార్కులు సాధించా.

- రవి వర్మ, ప్రతిభ కళాశాల, నారాయణపేట

చిన్నప్పటి నుంచి అలవాటు



నేను చిన్న నాటినుంచి ఏ పనిచేసినా ఎడమ చేతితో చేయడం అలవాటుగామారింది. ఏదైనా బరువు వస్తువులు లేపాలన్నా ఎడమ చేతిని వాడుతా. రాయడం సైతం ఎడమ చేతితోనే రాస్తున్నా. కళాశాలలో బోధించే సమయంలో, బోర్డుపై రాసే సమయంలోనే ఎడమ చేతితోనే రాస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేస్తా.

- రాఘవేంద్ర, అధ్యాపకులు, ప్రతిభ కళాశాల, నారాయణపేట

చిన్ననాటి నుంచి అలవాటు



ఎడమచేతితో రాయడం చిన్ననాటి నుంచే అలవాటయ్యింది. అలా రాస్తుంటేనే బాగారాసేవాడినంట. అందుకనుగుణంగా ఎడమచేతితో రాసేవిధంగా మా తల్లిదండ్రులు ప్రోత్సహించారు. పలు పర్యాయాలు కుడి చేతితో రాసేందుకు ప్రయత్నించా, సరిగ్గా రాయలేక పోయా. నోటుపుస్తకాలు రాసుకోవడంతో పాటు, ఎడమ చేతితోనే పరీక్షలు రాస్తున్నాను.

- హేమంత్‌కుమార్, 10వ తరగతి జడ్చర్ల

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్వూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం



పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.



ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

పదాలు కనుక్కోండి


APRIL WORD SEARCH

a	d	x	a	l	i	p	c	w	a	i
y	i	g	b	e	e	d	u	j	n	s
k	a	a	i	o	l	a	v	t	h	s
u	m	e	o	h	o	f	d	u	o	e
f	b	z	i	i	u	f	h	l	i	m
a	n	c	k	j	a	o	i	i	i	y
h	d	b	n	g	r	d	o	p	u	i
a	e	e	e	l	b	i	i	o	j	v
m	a	g	f	o	o	l	u	d	p	a
e	a	s	t	e	r	v	i	k	e	x
p	s	a	l	m	e	o	i	o	u	a
b	v	t	o	u	u	n	c	t	o	t
c	u	n	d	e	r	g	r	a	d	s
p	a	s	s	o	v	e	r	u	u	e
e	s	h	o	w	e	r	s	r	y	i
d	a	t	a	b	f	e	d	u	r	n
v	b	l	o	o	m	q	f	s	a	i
e	s	h	p	f	g	z	v	w	x	a

WORDS

showers
underground
daffodil
tulip
bloom
taurus
diamond
earth
easter
passover
fool

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.

టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YEAR 3. CUTE

నీతి ఆయోగ్ వైస్ చైర్మనX గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాతX కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాతX ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచX కు చెందిన అపర్ణ మూడేళ్లు ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారతX , బంగ్లాదేశX , భూటానX , శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మనX గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మనX గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మనX గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహార్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవనX లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణనX , వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.



రామచంద్రారెడ్డి ఉప్పుల

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫేల్ అడ్వానX్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకినX ఇండియాలో భాగంగా భారతX కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫేల్ అడ్వానX్స్‌డ్ డిఫెనX్స సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫేల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంతX దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియనX గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియనX గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయనX హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖానX కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సౌనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేనX బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండనX లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియనX షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టినX గాట్లినX 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మనX 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియనX షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వనX బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశX కు చెందిన షకీబుల్ హసనX ను వెనక్కు నెట్టి నంబర్‌వనX ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వనX ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్వినX మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచX అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథానX అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పౌడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీనX్స, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పౌడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పౌడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

- స్టెయినX లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్
- వాటర్ ఫెజ్
- లిక్విడ్ పంప్
- వాటర్ చిల్లర్
- ఎయిర్ కంప్రెషర్
- వాటర్ హీటింగ్ సిస్టం
- సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం
- షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం
- ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

- పాలిమర్
- ఎఓఎస్
- యాసిడ్ స్లరి
- ఎస్‌ఎల్‌ఎస్
- ఎస్‌ఎల్‌ఇఎస్
- యూరియా
- ఫైనX సాల్ట్
- కాస్టిక్ సోడా
- పర్‌ఫ్యూమ్స్
- కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)

పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40 (4) ₹ 26.90 (5) None of these

2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days (5) None of these


3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour (4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50 (5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question. Pie-chart show the percentage distribution of number of students who likes different subject

Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69% (5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998 (5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15 (5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and the second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM (4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25 (5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours (4) 1 hours (5) 5 hours



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600\times\left(\frac{194481}{160000} - 1\right)$

$= 1600\times\frac{34481}{160000} = ₹\,344.81$

$S.I = \frac{1600\times2\times10}{100} = ₹\,320$

∴ Required difference

= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.

Alka is 25% efficient than Nisha

So, she takes $25\times\frac{4}{5} = 25$ days.

Let Alka x days to complete the work.

$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2 + x - 3 = 0$

$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$

$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of x.

∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$

$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee

= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\,42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168}\times20\times2.5 = ₹\,12.5$

5. (5) Required probality

$= \frac{6c_1\times24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$

$= \frac{6\times24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10) :

6. (1) No. of male who likes Physics

$= 1800\times\frac{17}{100}\times\frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800\times\frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$

$= 57.48\% \approx 57\%$

7. (2) Required total

$= 1800\times\left(\frac{23+12+27}{100}\right)$

$= 1800\times\frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800\times\left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800\times\left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference

= 792 – 450 = 342

9. (5) Required ratio

= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$= 1800\times\frac{13}{100}\times\frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$= 1800\times\frac{8}{100}\times\frac{75}{100} = 108$

∴ Required total

= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours

Distance travelled by first train

$= 150t$ km

Distance travelled by second train

$= 200\,(t-3)$ km

ATQ,

Total distance covered = 2375 km

$\Rightarrow 150t + 200\,(t-3) = 2375$

$\Rightarrow 350t = 2375 + 600$

$\Rightarrow 350t = 2975$

$\Rightarrow t = 8.5$ hours

∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours

= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell

$= 2\pi r = \pi d$

The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.

∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7}\times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.

∴ Distance covered in one revolution should be doubled.

∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000

Discount given = 5% on M.P

∴ S. P $= 50000\times\frac{95}{100}$

= ₹ 47,500

S.P of members

$= 47{,}500\times\frac{85}{100} = ₹40{,}375$

and additional discount for cash payment

$= 40{,}375\times\frac{97}{100}$

= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15}+\frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2\times\frac{13}{30}$

$= \frac{13}{15}$

∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$

$= \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4+\frac{1}{2} = 4+\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్ & ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.

టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.

టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.

పరీక్ష ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2

వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.

కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు

గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32

ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా

గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18

ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7

క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200

రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 2.15,6.15,9.15

- Asian Laxmikala Cinepride - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
- Asian Multiplex Kukatpally - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
- Asian Cinemas Attapur - అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
- Asian Radhika Movieplex - కాప్రా 10.40,1.25,4.30,10.30
- Asian Shiva Ganga - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
- Asian Cine Square Uppal - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
- Prasads - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45
- PVR Cinemas Inorbit Mall 10.20,11.25,1.30,4.40,7.50,11.00
- PVR Cinemas RK Complex ఎ/సి - 10.00,4.10,7.40,11.10
- PVR Cinemas Central Mall 10.10,1.20,4.20,7.50,11.00
- PVR Cinemas Froum Mall 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
- INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
- INOX M.P. Mall 10.00,1.00,4.05,7.10,10.15
- BIG Cinemas Ameerpet 10.00,1.00,4.10,7.15,10.25
- BIG Cinemas Shameerpet ఎ/సి - 10.00,1.00,7.10,10.20
- Cinépolis Kukatpally 10.00,1.05,4.10,5.00,7.15,10.20
- Cinépolis CCPL - Malkajgiri 10.00,1.05,4.10,7.15,8.00,10.20
- Cinépolis Attapur 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
- Tivoli Secunderabad ఎ/సి - 10.40,1.50,4.40,10.50
- Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
- Miraj Cinemas 10.50,1.50,8.00,11.00
- T - ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- BVK Multiplex L.B.Nagar 10.45,1.45,4.45,10.30
- Asian Cinemas - హన్మకొండ 10.30,4.25,10.15
- Geetha Asian - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
- SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

- SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
- **రాఘవేంద్ర** కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- **సంపూర్ణ** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- **శ్రీదేవి** - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
- **శ్రీరమణ** కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
- **నాగేంద్ర** ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- **రాజ్యలక్ష్మి** ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- **రంగ** ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- **శారద** - కాప్రా 11.00,2.00,6.00,9.00
- **శ్రీరామ** - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
- **సంతోష్** - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
- **స్వప్న** ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

- **సత్యం** ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
- **వైజయంతి** - నాచారం 11.00,2.00,6.00,9.00
- **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
- **సాయిరంగ** - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
- **విమల్** - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
- **కళ్యాణి** - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
- **శ్రీదేవి** - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
- **సెన్సేషన్** ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00
- **యాదగిరి** - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15
- **శివరంజని** డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
- **ముకుంద్** - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SUPERHIT.. నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10
PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25
PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX LIVE THE MOVIE GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20
INOX LIVE THE MOVIE M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10
ASIAN GPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20
ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.30,4.20,7.20,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15
ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25
GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45

PVR - మాదాపూర్ 10.20,7.25

PVR బంజారాహిల్స్ 10.05,4.15

PVR - పంజాగుట్ట 10.30,1.15,7.35

PVR - 10.00,4.10,7.15,10.20

BIG Cinemas AMEERPET - అమీర్‌పేట్ 1.20,4.30

BIG Cinemas SHAMEERPET - శామీర్‌పేట్ 10.30PM

Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 1.00,8.00

Cinépolis CCPL - MALKAJGIRI - మల్కాజ్‌గిరి 4.30,11.00

Cinépolis ATTAPUR - అత్తాపూర్ 6.50PM

TIVOLI SECUNDERABAD -11.00,4.50,7.50

Cine Planet - 10.40,4.40,7.40

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10

ASIAN CINE SQUARE UPPAL - 10.40,1.45,4.45,7.40

T² - 11.15,2.15,9.15

INOX GVK One Mall - బంజారాహిల్స్ 2.00,7.30

INOX M.P. Mall KACHIGUDA - కాచిగూడ 1.00,7.00

ASIAN GPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 1.30,10.30

ASIAN CINEMAS ATTAPUR - 10.50,4.40,10.25

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA - కాప్రా 1.45,7.40

ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00

MULTIPLEX BVK L.B.NAGAR - ఎల్‌బినగర్ 1.45,7.45

Cinetown MIYAPUR - మియాపూర్ 2.45,9.30

ASIAN హన్మకొండ - 1.45,4.30

GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30

32 CINEMAS WARANGAL - 12.30,4.15,7.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నర్తకి మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి 70 - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి

వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్

విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల

సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్

శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి


మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

ఈ నెల 18న బ్రహ్మాండమైన విడుదల



దేవి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి ఎ/సి - కూకట్‌పల్లి

వెంకటాద్రి ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
BIG Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX BVK విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

మరియు అభిమాన థియేటర్లలో

నందివడ్డెమాన్ వాసికి స్వైన్‌ఫ్లూ

నందివడ్డెమాన్ (బిజినేపల్లి) : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం నందివడ్డెమాన్ గ్రామానికి చెందిన కసరి కుర్మయ్య(60)కు స్వైన్‌ఫ్లూ సోకినట్లు వైద్యుడు దశరథం తెలిపారు. వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కుర్మయ్య శనివారం నాగర్ కర్నూల్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. వైద్యులు పరీక్షలు జరిపిన అనంతరం కుర్మయ్యను హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. అక్కడ కిమ్స్ హాస్పిటల్‌లో పరీక్షలు నిర్వహించిన వైద్యులు కుర్మయ్యకు స్వైన్‌ఫ్లూ సోకినట్లు నిర్ధారించి చికిత్సలు అందిస్తున్నారు. దీంతో నందివడ్డెమాన్ గ్రామంలో వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామస్థులకు వివిధ పరీక్షలు చేపట్టారు.



స్వైన్‌ఫ్లూ సోకిన కుర్మయ్య

భక్తిశ్రద్ధలతో శ్రావణ శనివారం పూజలు


బీచుపల్లి ఆలయం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు

ఇటిక్యాల: హిందూవుల పవిత్ర మాసమైన శ్రావణమాసంలో భాగంగా శనివారం మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రానికి భక్తుల తాకిడి ఎక్కువైంది. పలుగ్రామాల నుంచి అధికసంఖ్యలో వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో నియమ నిష్టలతో ఉండి శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు చేస్తే అంత శుభదాయకం కలుగుతుందని నమ్మకంతో ఉదయం నుంచి ఉపవాస పూజలు చేయడం జరుగుతుంది. మండలంలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో పాటు ఇటిక్యాల, కొండేరు, మునగాల, చాగాపురం, ఉదండాపురం తదితర గ్రామాలలో సైతం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కృష్ణాపుష్కరాలు జరిగినేటికి ఏడాది కావడంతో కొందరు భక్తులు పుష్కర విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రావణ శనివారం కావడం పుష్కరాలు జరిగి ఏడాది కావడంతో ఏడాదిపాటు సుఖసంతోషాలతో జీవించామని పుష్కరస్నానంతో ఆయురారోగ్యాలతో ఉన్నామంటూ భక్తులు కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి పూజలుచేశారు.

ఆలయాల్లో పూజలు చేసిన జడ్జి


అర్చకుల ఆశీర్వచనాలు పొందుతున్న జడ్జి ప్రభాకర్ దంపతులు

అలంపూర్: ఐదవ శక్తిపీఠమైన శ్రీజోగుళాంబదేవి, బాలబ్రహ్మేశ్వరస్వామి వార్లను మహబూబ్‌నగర్ ఏడిజే జడ్జీ ప్రభాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా వారికి ఆలయ అధికారి చంద్రయ్యాచారి, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి ఆలయ విశిష్ఠతను వివరించారు. శ్రావణ మాస శనివారం సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో చేరుకుని పూజ కార్యక్రమాలు చేపట్టారు.

విద్యార్థులను తమపిల్లలుగా భావించండి:డీఈఓ



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ వేణుగోపాల్

ఇటిక్యాలరూరల్ : ఉపాధ్యాయులు పాఠాలు చెప్పే విద్యార్థులను తమ పిల్లలుగా భావించాలని వారిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యలో ముందుకు తీసుకెళ్లాలని జిల్లా విద్యాశాఖాధికారి వేణుగోపాల్ అన్నారు. శనివారం ఎర్రవల్లిచౌరస్తాలోని కేజీబీవీ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కేజీబీవీ అర్బన్ పాఠశాలల్లో కొత్తగా నియా మకమైన ఉపాధ్యాయులతో ఒరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ హాజరయ్యారు. విద్యార్థులపై ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేకశ్రద్ధ వహించి ప్రవేశపెట్టిన ఆంగ్లమాధ్యమాన్ని సామర్థ్యం సాధించే విధంగా దృష్టి సారించాలని కోరారు. సెక్టోరియల్ అధికారి రామక్రిష్ణ, నోడల్ ఆఫీసర్ విష్ణువర్ధన్‌రెడ్డి , ఎంఈఓరాజు , కేజీబీవీ ప్రత్యేకాధికారి ఆసియాబేగంలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి

● ఎస్‌టీయూ వార్షికోత్సవ సభలో జడ్పీచైర్మెన్ బండారిభాస్కర్


జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీచైర్మెన్ బండారిభాస్కర్, గద్వాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బండ్లలక్ష్మీదేవి

గద్వాలటౌన్: నిరక్షరాస్యతను నిర్మూలించి విద్యావ్యాప్తి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి ఉపాధ్యాయులందరు యూనియన్ లకు అతీతంగా నిబద్ధతతో పనిచేయాలని జడ్పీచైర్మెన్ బండారి భాస్కర్ కోరారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం 70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశా లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అ తిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణతో పాటు ప్రభుత్వ బడుల బలోపేతాన్ని విధిగా భావించాలన్నారు. సమా జానికి దశ, దిశ, నిర్దేశం చేసే శక్తి ఒక్క ఉపాధ్యా యులకే సాధ్యమని ఈ గురుతర బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి సమాజ పురోగతికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమానికి హాజరై ఎమ్మె ల్యే డీకే అరుణ రాజకీయ పార్టీలకు అతీతంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం గడిచిన 70ఏళ్లుగా రాష్ట్రోపాధ్యాయ సంఘం చేస్తున్న కృషి ప్రశంసనీ యమన్నారు. సీపీఎస్ విధానం స్థానంలో పాతపెన్షన్ పద్ధతి పునరుద్ధరణ కోసం ఉపాధ్యా య ఉద్యోగ వర్గాలు చేస్తున్న ఆం దోళనకు తమవంతు సహకారం అందిస్తా మన్నారు. వెనుకబడిన జోగు ళాంబ గద్వాల జిల్లాలో అక్షరాస్యత పెంపు కోసం ఉపాధ్యాయ సంఘాలన్ని ఐక్యంగా కృషి చే యాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బండ్లలక్ష్మీదేవి మాట్లాడుతూ అక్షరాస్యత శాతా న్ని పెంచేందుకు ఉపాధ్యా యులం దరు కృషి చేయా లన్నారు.సమావేశంలో ము న్సిపల్ చైర్‌పర్సన్ కృష్ణవేణి, వైస్ చైర్మెన్ బి.శంకర్, ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు బుజంగరావు, ప్రధాన కార్యదర్శి సదా నందగౌడు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూనుస్‌పాష, లక్ష్మణ్, కిశోర్‌చంద్ర, వెంకటేష్, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శప్రాయం

● మాజీ ఎంపీ మందా జగన్నాథం


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ మందా జగన్నాథం

ఇటిక్యాలరూరల్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దేశాన్ని ఆదర్శ ప్రాయంగా నిలుస్తుందని నాగర్‌కర్నూలు మాజీ ఎంపీ మందా జగన్నాథం అన్నారు. శనివారం స్వగ్రామమైన కొండేరులోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ నాయకుల హాయంలో ప్రాజెక్టులు నాశనమైతే సీనియరు నాయకుడైన మాజీ మంత్రి చిన్నారెడ్డి ప్రాజెక్టులపై మతిభ్రమించి హస్యాస్పదంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. జూరాల-తుమ్మిళ్ల ప్రాజెక్టులపై పునర్నిర్మాణమా, పునరుజ్జీవమా అంటూ ఒకరోజు దీక్షకు పూనుకోవడం ఆయన నైతికతకు దిగజారుడుతనమన్నారు. ప్రాజెక్టుల అభివృద్ధిపై ఇప్పుడు గుర్తొస్తే నీవు ఉమ్మడిరాష్ట్ర మంత్రిగా ఉన్నపుడు ఆంధ్రాపాలకుల హస్తాల్లో బంధీగా మారవంటూ సూటిగా ప్రశ్నించారు. ఆర్‌డీఎస్ ప్రాజెక్టును భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వమేనని తుమ్మిళ్ల ఎత్తిపోతలకు టీఆర్‌ఎస్ శ్రీకారం చుడితే, వాటిపై దీక్షలెందుకని మండిపడ్డారు. మీరు ఏమి చేసిన ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమపథకాలు దేశం గర్వించదగ్గ స్థాయిలో ఉన్నాయని, మీరు బురదజల్లే ప్రయత్నాలు ఆపాలం టూ సూచించారు. టీఆర్‌ఎస్ పార్టీ తాలుకా ఇంచార్జీ మందా శ్రీనాథ్, నాయకులు రామిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బలరాములు తదితరులు పాల్గొన్నారు.

నీటి వృథాను అరికట్టండి

● ఎమ్మెల్యే డీకే అరుణ

గద్వాలటౌన్: నిత్యజీవితంలో అత్యవసరమైన నీటిని వృథా చేయకుండా ప్రధాన వనరుగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డీకే అరుణ ప్రజలకు సూచించారు. పట్టణంలోని 8వ వార్డులో ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో కొత్తగా నిర్మించిన మిని వాటర్‌ట్యాంక్‌ను ఎమ్మెల్యే శనివారం ప్రారం భించారు. అదేవిధంగా కాలనీలో కొత్తగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహా న్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజల నుద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే త్వరలోనే కాలనీకి స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ కృష్ణవేణి, కౌన్సిలర్ మధుప్రియ, తదితరులు పాల్గొన్నారు.


వాటర్‌ట్యాంక్‌ను ప్రారంభిస్తున్నఎమ్మెల్యే డీకే అరుణ, చైర్‌పర్సన్ కృష్ణవేణి

బ్రహ్మోత్సవాల్లో జిల్లాపరిషత్ చైర్మెన్

అయిజ: కట్టకిందితిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాల్లో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మెన్ బండారిభాస్కర్, అలంపూర్ మార్కెట్ చైర్మెన్ విష్ణు వర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు. శనివారం రథోత్సవాన్ని పురస్కరించుకుని సా యంత్రం ఆల యాన్ని దర్శించు కున్నారు. నిర్వాహకులు వారికి స్వాగతం పలికారు. తదానంతరం ఆలయంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రథా నికి పూజలు నిర్వహి ంచారు. వేడుక లు శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధల మధ్య జరుపుకోవా ల్సిం దిగా ఈ సందర్భంగా వారు సూ చిం చారు. అయిజ నగర పంచాయతీ వైస్ చైర్మెన్ నాగన్ గౌడు, టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇంఛార్జి మందశ్రీనా థ్, ఖగన్నా టథ్‌రెడ్డి, బండ్ల చం ద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లుజయన్న, తది తరులు పాల్గొన్నారు.